మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
గురువారం | 07 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 12



# 15న టెట్ పరీక్ష

## కట్టుదిట్టమైన ఏర్పాట్లు : కలెక్టర్ విపి గౌతమ్



**ఖమ్మం, సెప్టెంబర్ 6(మనం బ్యూరో) :** ఈ నెల 15న జిల్లాలో జరిగే టెట్ పరీక్ష నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ వి పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 15న ఉదయం 9.30 గంటల నుంచి 12 గంటల వరకు మొదటి పేపర్, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు రెండవ పేపర్ ఉంటుందని కలెక్టర్ అన్నారు. టెట్ పరీక్షల కోసం జిల్లాలో ఉదయం పరీక్షకు 54, మధ్యాహ్నం పరీక్షకు 45 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం పరీక్షకు 12923 మంది అభ్యర్థులు, మధ్యాహ్నం నిర్వహించే రెండవ పరీక్షకు 10480 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేస్తామన్నారు. పరీక్షా కేంద్రం సమీపంలో జిరాక్స్ షాపులు మూసివేయనున్నట్లు ఆయన అన్నారు. ప్రశ్న పత్రాల తరలింపు, పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు.

## అభ్యర్థుల ప్రకటనే లేదు...

# ప్రచారం ఫుల్

- –కాంగ్రెస్‌లో ఆశావహుల సందడి
- –ఇంటింటికి కాంగ్రెస్ మ్యానిఫెస్టో
- –ఖాళీగా కనిపించని కాంగ్రెస్ నేతలు
- –నియోజకవర్గాల్లో విస్తృత పర్యటనలు

**ఖమ్మం, సెప్టెంబర్ 6(మనం బ్యూరో) :** కాంగ్రెస్ ట్రెండ్ మార్చింది. ఒకప్పుడు అభ్యర్థుల ప్రకటన తర్వాత ప్రచారం ప్రారంభించేది. ఎన్నికల రెండు నెలల సమయంలో అన్నీ సర్దుబాటు చేసుకునేసరికి పార్టీకి తలనొప్పిగా మారేది. సాంప్రదాయ ఓట్లతో ఎన్నికల్లో బయటపడేది. అభ్యర్థిపై వ్యతిరేకత ఉంటే బోర్లా పడేది. ఇప్పుడలా లేదు. సంవత్సరం కాలం నుండే కాంగ్రెస్ తన ప్రచారం ప్రారంభించింది. రాహుల్ గాంధీ జోడో యాత్ర ప్రారంభించిన తర్వాత ఆ పార్టీలో జోష్ వచ్చింది. నియోజకవర్గాల్లో పలువురు ఆశావహులు జోడో యాత్రలు నిర్వహించారు. ఇప్పుడు కాంగ్రెస్ మ్యానిఫెస్టోను గడపగడపకూ తీసుకెళ్తున్నారు.

అభ్యర్థుల ప్రకటనే లేదు కానీ కాంగ్రెస్ ఆశావహులు మాత్రం ప్రచారం విస్తృతం చేశారు. ఇంటింటికి కాంగ్రెస్ మ్యానిఫెస్టో అంటూ తిరుగుతున్నారు. తద్వారా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఫుల్ బిజీగా తయారయ్యారు. మరో పక్క బూత్ లెవల్ ఏజెంట్ల మీటింగ్‌లతో డిసిసి అధ్యక్షులు ఎన్నికల యుద్ధానికి సన్నద్ధం చేస్తున్నారు.

### ఏడాది నుండే ఆరంభం

కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం ఏడాది నుండే ప్రారంభమెంది. టెక్నికల్‌గా అభ్యర్థి లేరు. అభ్యర్థిత్వం ఆశిస్తున్న ప్రతిఒక్కరూ ప్రచారం ఉధృతం చేశారు. పాలేరులో టికెట్ ఆశిస్తున్న టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, టిపిసిసి అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాసరెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవిరెడ్డి ఇంటింటికి తిరుగుతున్నారు. కాంగ్రెస్ 2లో..

# మంత్రిగా తనదైన మార్క్..



- –ఖమ్మం నలువైపులా అభివృద్ధి
- –ప్రజలకు అందుబాటులో...
- –వాడ వాడ పువ్వాడ పేరుతో సమస్యల పరిష్కారం
- –ఇంటింటికి కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ
- –సుందరనగరంగా ఖమ్మాన్ని తీర్చిదిద్దిన పువ్వాడ అజయ్‌కుమార్
- – రేపటితో మంత్రి పదవి చేపట్టి నాలుగేళ్లు పూర్తి...

**ఖమ్మం, సెప్టెంబర్ 6(మనం బ్యూరో):** మంత్రి పదవి చేపట్టి రేపటితో పువ్వాడ అజయ్‌కుమార్ నాలుగేళ్లు పూర్తి చేసుకోబోతున్నారు. మంత్రిగా తనదైన మార్క్‌ను ఖమ్మంలో చూపించారు. 75 వసంతాల చరిత్రలో ఖమ్మం నుండి ఎవ్వరూ మంత్రి పదవి దక్కించుకోలేదు. అలాంటి సువర్ణావకాశం ఖమ్మం నుండి రెండో సారి గెలుపొందిన పువ్వాడ అజయ్‌కుమార్‌కు దక్కింది. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఖమ్మం నగరం నలువైపులా అభివృద్ధి చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మంత్రిననే అహం చూపించకుండా 2లో..

# సైబర్ సెక్యూరిటీ విభాగంతో నేరాల కట్టడి

- –ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రణాళికలు సిద్ధం చేయాలి
- – పోక్సో యాక్ట్ ,ఎస్సీ ఎస్టీ కేసుల్లో విచారణ వేగవంతం చేయాలి
- – సకాలంలో చార్జ్ షీట్ దాఖలు చేయాలి
- – 9న జరిగే జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలి
- – సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్



**ఖమ్మం క్రైమ్, సెప్టెంబర్ 6(మనం న్యూస్) :** సైబర్ ఆధారిత నేరాలను మరింత సమర్ధవంతంగా కట్టడి చేసేందుకు ఏర్పాటైన తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా నేరాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..హ్యాకింగ్, ఫిషింగ్, సైబర్ భద్రతపై శిక్షణ పూర్తి చేసుకొని సిద్ధమైన పోలీస్ అధికారులు సైబర్ మోసగాళ్ల ఆటకట్టించేలా ఈ విభాగం పకడ్బందిగా పనిచేస్తుందని తెలిపారు. సైబర్ నేరాలకు పాల్పడేవారిని గుర్తించడం, ఆయా రాష్ట్రాల సహకారంతో పట్టుకోవడం. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, టెలికం ఆపరేటర్ల నోడల్ ఏజెన్సీలతో ఎప్పటి కప్పుడు సంప్రదింపులు జరుపుతూ నేర గాళ్లు కొల్లగొట్టిన డబ్బును స్తంభింప జేయడం. నకిలీ బ్యాంకు ఖాతాలు, తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ఉన్న ఫోన్ నంబర్లను గుర్తించి నియంత్రించడం. పలుమార్లు నేరాలకు పాల్పడే అంతర్రాష్ట్ర, అంతర్జాతీయ నిందితులను గుర్తించి చేధించడం వంటి కీలకమైన పాత్రను సైబర్ సెక్యూరిటీ బ్యూరో విభాగం పోషిస్తుందని తెలిపారు. ఈనెల 9న న్యాయస్థానాల్లో జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులతో పాటు భూ తగాదా, చిట్ఫండ్, రోడ్డు ప్రమాద, ఎక్సైజ్, వివాహ, కుటుంబ తగాదాలతో పాటు ట్రాఫిక్ కేసులకు సంబంధించి 2లో..



# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**ఏన్కూరు, సెప్టెంబర్ 6(మనం న్యూస్) :** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందిన సంఘటన బుధవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో ఏన్కూరు మండలం హిమాంనగర్‌లో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...కొత్తగూడెం నుండి తల్లాడ వైపు వెళ్తున్న బొలెరో వాహనం అదే సమయంలో ఏన్కూరు నుండి కొత్తగూడెం వైపు వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని అతి వేగంతో వచ్చి ఢీకొంది. దీంతో ద్విచక్రవాహనంపై ఉన్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. మృతులు ముడిగం సాంబయ్య(28), పూనెం వంశీ(23) గా గుర్తించారు. విషయం తెలుసుకున్న ఏన్కూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సమాచారం సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# అందరి చూపు... కాంగ్రెస్ వైపు...!

**– రాష్ట్రం యావత్తు హస్తం రావాలని కోరుకుంటున్నారు**
**– అహంకారానికి కాలం చెల్లే రోజులు దగ్గర్లోనే ఉన్నాయ్**
**– గడప గడపకు ప్రచార కార్యక్రమంలో పొంగులేటి**

**ఖమ్మం, సెప్టెంబర్ 6(మనం బ్యూరో):** అందరి చూపు... కాంగ్రెస్ వైపే ఉందని.... రాష్ట్రం యావత్తు హస్తం అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి వ్యాఖ్యనించారు. ఖమ్మం నియోజకవర్గ స్థాయి గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని మూడవ డివిజన్ నుంచి బుధవారం ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన పొంగులేటి తొలుత స్థానికంగా ఉన్న రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నియోజకవర్గ నేతలతో కలిసి ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక చేపట్టబోయే సంక్షేమ పథకాలను గురించి వివరించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రూ.500కే వంట గ్యాస్, రూ. 5లక్షల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం, రెండు లక్షల రైతు రుణమాఫీ ఇంకా అనేక సంక్షేమ పథకాలు అందుబాటులోకి రావాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలన్నారు. ప్రజల ఆశీస్సులు, దీవెనలతో ఖచ్చితంగా కాంగ్రెస్ దే అధికారమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకుల అహంకారానికి కాలం చెల్లే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొంగులేటితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, జిల్లా నాయకులు మువ్వా విజయబాబు, తుళ్లూరి బ్రహ్మయ్య, నగర అధ్యక్షుడు మహ్మద్ జావేద్, కార్పొరేటర్ లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మలీదు వెంకటేశ్వర్లు, మలీదు జగన్, ముస్తాఫా, కొప్పెర ఉపేందర్, ఓబీసీ నగర అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ ఇమామ్, దుంపల రవికుమార్, బోడా శ్రావణ్ కుమార్, గుడిపూడి రజనీకాంత్, కాంపాటి వెంకన్న, కీసర పద్మజా రెడ్డి, కొంగర జ్యోతిర్మయి, శ్రీ కళా రెడ్డి, బాణోత్ జ్యోత్స్న, ఆరీఫ్, కె. చంద్రశేఖర్, చల్లా రామకృష్ణ రెడ్డి, రాధాకృష్ణ, మొగిలిచర్ల సైదులు, ఉపేందర్, హెచ్. వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.







## హార్వెస్ట్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**ఖమ్మం, సెప్టెంబర్ 6(మనం న్యూస్) :** శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని హార్వెస్ట్ ప్రైమరీ పాఠశాలలో బుధవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో హార్వెస్ట్ గ్రూపు ఆఫ్ విద్యా సంస్థల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా పాఠశాలను వివిధ పూలతో అందంగా అలంకరించారు. శ్రీకృష్ణుని, గోపికల వేషధారణలతో చిన్నారులు అలరించారు. ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ హెచ్‌ఎం అరుణ దీప్తి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## అంగన్వాడిలను పర్మినెంట్ చేయాలి

**సెప్టెంబర్11 నుంచి నిరవధిక సమ్మె**
**జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ**

**మరిపెడ, సెప్టెంబరు 6(మనం న్యూస్):** అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని తెలంగాణ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ అన్నారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక



తహసిల్దార్ సైదులు, మరిపెడ ఎస్సై దూలం పవన్ కుమార్ లకు సమ్మె నోటీసు వివరాలను తెలియపరిచారు. ఈ సందర్భంగా బేస్త సంపూర్ణ మాట్లాడుతూ సెప్టెంబర్10 నాటికి అంగన్వాడి సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే పరిష్కరించాలని లేనియెడల సెప్టెంబర్ 11 నుండి సిఐటియు,– ఏఐటియుసి అనుబంధ సంఘాల జేఏసీల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరవర్ధిక సమ్మె చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమ్మెకు రాష్ట్ర ప్రజలు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు మంద పుష్ప, ప్రధాన కార్యదర్శి కుమ్మరి కుంట్ల జ్యోతి, నాయకురాలు అనబత్తుల రేణుక, గుమ్మడి కళమ్మ, సింతోజ్ లక్ష్మి, ముదిరెడ్డి శ్రీలత, తదితరులు ఉన్నారు.

## అభివృద్ధిలో తనదైన మార్క్

(మొదటి పేజీ తరువాయి)

అవసరమైతే లబ్ధిదారుల ఇంటికే వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ తనదైన శైలిలో మంత్రి పువ్వాడ ముందుకు దూసుకుపోతున్నారు. శుక్రవారంతో మంత్రి పదవి చేపట్టి నాలుగేళ్లు పూర్తి చేసుకోబోతున్న తరుణంలో మనం ప్రత్యేక కథనం..

**నిత్యం ప్రజల్లోనే...**

మంత్రి కావచ్చు. అయితేనేం..నిత్యం ప్రజల్లో ఉండడం పువ్వాడ అజయ్‌కుమార్‌కు అలవాటు. వారి వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరించడం ఆయన నైజం. ఆపద అంటూ వచ్చిన వారికి అక్కున చేర్చుకుని వారి ఇబ్బందులు తొలగించేదాకా నిద్దురపోని మనస్తత్వం. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలనే ఆయన ఆకాంక్షకు అటు సీఎం కేసీఆర్, ఇటు మంత్రి కేటిఆర్ సహకారం అందించడంతో నేడు అభివృద్ధి నలువైపులా పరుగులు పెట్టింది. రాబోయే కాలంలో ఇంకా అభివృద్ధి జరుగుతుందనే సంకేతాలూ కనిపిస్తున్నాయి.

**మురుగు, తాగునీటి, రోడ్ల సమస్యలకు చెక్..**

ఎంఎల్‌ఏగా ఉన్నప్పుడే నగరంలో మురుగునీటి, తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని, రోడ్ల నిర్మాణానికి పూనుకుంటానని పువ్వాడ అజ య్‌కుమార్ చెప్పారు. ఇక మంత్రి కావడంతో ఆయన ఆశయానికి అడ్డే లేకుండా పోయింది. వేల కోట్ల నిధులు తెచ్చి గోళ్లపాడు చానల్ రూపు రేఖలు మార్చారు. లకారం చెరువును సుందరంగా మార్చారు. గల్లీగల్లీన రోడ్లు వేసి ప్రజల ఇబ్బందులు తీర్చారు. ప్రధాన రహదారులను వెడల్పు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దారు.

**(విద్య, వైద్య రంగాల్లో ప్రత్యేక అభివృద్ధి రేపటి సంచికలో...)**

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**తొర్రూర్ సెప్టెంబర్ 6 (మనం న్యూస్):** తొర్రూరు అభ్యాస్ హై స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కృష్ణుడు , రాధ, గోపిక, బలరాముడు, యశోద, కంసుడు, ధర్మరాజు, భీముడు, అర్జునుడు , నకాలసహదేవుడు వివిధ వేషధారణలో ఆకట్టుకున్నారు ఉట్టి కొట్టే కార్యక్రమంలో కూడా విద్యార్థులందరూ ఆసక్తిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ నరేష్ రెడ్డి మేడం సింధు వెన్నెల రాధిక గోపికలుగ విద్యార్థులు నిత్య శ్రీ సుచరిత మోక్షిత నందిని తదితరులు పాల్గొన్నారు




## టికెట్లు కేటాయించనే లేదు...

(మొదటి పేజీ తరువాయి)

మ్యానిఫెస్టోను వివరిస్తున్నారు. ఖమ్మంలో నగర అధ్యక్షులు జావిద్ ఇప్పటికే జోడో యాత్ర నిర్వహించి క్యాడర్‌లో ఉత్సాహాన్ని తెచ్చారు. బుధవారం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంటింటికి కాంగ్రెస్ మ్యానిఫెస్టో కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైరాలో బాలాజీ నాయక్, విజయాబాయి, మాలోత్ రాందాస్ నాయక్, రామ్మూర్తి నాయక్ ప్రతి గడపకూ తిరుగుతున్నారు. సత్తుపల్లిలో కొండూరు సుధాకర్, కోటూరి మానవతా రాయ్, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, ఇటీవల కాంగ్రెస్ లో చేరిన మట్టా దంపతులు ప్రచారం నిర్వహిస్తున్నారు. మధిరలో సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క తరుపున కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తున్నారు. అశ్వారావుపేటలో మాజీ ఎంఎల్‌ఏ తాటి వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ, వగ్గెల పూజ, టిపిసిసి సభ్యులు సున్నం నాగమణి ప్రతి మండలంలో తిరుగుతూ కాంగ్రెస్ మ్యానిఫెస్టోను ప్రజల వద్దకు తీసుకెళ్తున్నారు. ఇల్లందులో అత్యధిక మంది టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, డాక్టర్ జి.రవి, విజయలక్ష్మి, చీమల వెంకటేశ్వర్లు తదితరులు నియోజకవర్గంలో విస్తృతంగా తిరుగుతున్నారు. కొత్తగూడెంలో ఎడవెల్లి కృష్ణ, పోట్ల నాగేశ్వరరావు ప్రచారం చేస్తున్నారు. అడపా దడపా మాజీ ఎంపీ పొంగులేటి వెళ్లి నాయకులను, కార్యకర్తలను కలిసి వస్తున్నారు. పినపాకలో మాజీ ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు, కాటిబోయిన నాగేశ్వరరావు, ధనసరి సూర్య, పోలెబోయిన వాణి, బట్టా విజయగాంధీ తదితరులు టికెట్ ఆశించి ప్రచారం చేస్తున్నారు. భద్రాచలం ఎంఎల్‌ఏ పొదెం వీరయ్యకే టికెట్ కాబట్టి ఆయనతో పాటు అనుచరులూ తిరుగుతున్నారు. మొత్తంగా కాంగ్రెస్‌లో ఎవ్వరూ ఖాళీగా కనిపించని వాతావరణం నెలకొంది.

**టికెట్లు కేటాయించాక....జోష్ ఉంటుందా...?**

ఇప్పటి వరకు ఫుల్ జోష్‌లో ఉన్న కాంగ్రెస్ నాయకులు, ఆశావహులు టికెట్ కేటాయింపు తర్వాత అదే విధంగా ఉంటారా అనేది రాజకీయవర్గాల్లో అనుమానంగా ఉంది. పార్టీ గెలుపు కోసం పని చేసే వారంతా అభ్యర్థి ఎవరైనా ప్రచారం చేస్తారనేది కింది స్థాయి కార్యకర్తలు చెబుతున్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ మూడు నుండి ఏడుగురు వరకు టికెటు ఆశిస్తున్నారు. వీరంతా ఎన్నికల షెడ్యూల్ వచ్చాక కలిసికట్టుగా ఉంటారా అనేది ఇప్పుడేమీ చెప్పలేము. కాంగ్రెస్ చరిత్ర గతం కంటే ఇప్పుడు భిన్నంగా కనిపిస్తోంది కాబట్టి ఐక్యంగా ఉండే ఛాన్స్ ఎక్కువగా ఉంటుందనేది కార్యకర్తల అభిప్రాయం. అన్ని నియోజకవర్గాల్లో ఐక్యతా రాగం ఆలపిస్తూ ప్రచారం నిర్వహిస్తే విజయం కాంగ్రెస్ గ్రౌండ్‌లో ఉన్నట్లేనని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

## సైబర్ సెక్యూరిటీ విభాగంతో నేరాల కట్టడి

(మొదటి పేజీ తరువాయి)

డ్రంకెన్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ కేసులు, ట్రాఫిక్ ఈ చలాన్ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకునేలా చేసేజాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికలకు ముందే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటే నిర్వహణ సులభతరంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా క్రిటికల్, వుల్నేరబిలిటీ పోలింగ్ కేంద్రాల గుర్తింపులో స్పష్టత వుండాలన్నారు. రాష్ట్ర, జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్పోస్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. రాజకీయ ఘర్షణలకు తావు లేకుండా నిఘా వ్యవస్థ పటిష్టమైన పర్యవేక్షణ వుండాలని అన్నారు. పోక్సో యాక్ట్ , క్రైమ్ ఎగినెస్ట్ ఉమెన్ , ఎస్సీ ఎస్టీ , గ్రేవ్ కేసుల్లో విచారణ వేగవంతం చేసి చార్జ్ షీట్ సకాలంలో దఖాలు చేసేలా పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ లేకుండా చూడాలన్నారు.

### అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ గా భాధ్యతలు స్వీకరించిన ప్రసాద్ రావు

ఖమ్మం అడిషనల్ డీసీపీ లాఆర్డర్ గా కెఆర్కే. ప్రసాద్ రావు బుధవారం భాధ్యతలు స్వీకరించారు. ఆనంతరం పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ గారిని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. పోలీసు అధికారుల బదిలీలో భాగంగా ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులు నేపథ్యంలో నల్గొండ జిల్లా అదనపు ఎస్పీ ఆడ్మిన్ భాధ్యతలు నిర్వహిస్తున్న కె ఆర్ కె ప్రసాద్ రావు ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కు బదిలీ అయ్యారు.



# పాల్వంచ పట్టణ అభివృద్ధికి 100 కోట్లు

**...మంజూరు చేయించిన ఘనత వనమాదే...**
**...డీసీఎంఎస్, వైస్ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ ,సెప్టెంబర్ 6 ( మనం న్యూస్):** పాల్వంచ పట్టణాభివృద్ధికి 100 కోట్లుమంజూరు చేయించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్, ఎమ్మెల్యే వనమాలదేనని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరా కాలనీ, హమాలీ కాలనీ, కరకవాగు, సీతారాంపట్నం ప్రాంతాల్లో కొత్వాలపర్యటించారు. ఈనెల 8 తేదీన శుక్రవారం కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావుచే పనుల ప్రారంభానికి శ్రీకారం చుట్టనున్న పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ నియోజకవర్గాన్ని ఎ్ స్ ఎ్ రా వెంకటేశ్వరరావు అన్ని రంగాల్లో అ భి ఎ్ ౖ ది్ధ చేస్తున్నారని, వారికి రాబోయే ఎన్నికల్లో తిరిగి పట్టం కట్టాలన్నారు.



**వనమాకు ఘన స్వాగతం పలకాలి**

అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభానికి ఈ నెల 8 తేదీన పాల్వంచలో పర్యటించనున్న వనమాకు అన్ని వర్గాల ప్రజలు పార్టీల కతీతంగా స్వాగతం పలకాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ,మురళి, ఏ ఈ ,రాజేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు, బి ఆర్ ఎస్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నారకట్ల రాజశేఖర్, కుమ్మరి కుంట్ల నాగ, మదార్, భాష,సైదులు,బట్టు సురేష్, కస్పరాజు,సలీం తదితరులు పాల్గొన్నారు.

# మరమ్మతుల పనులు ఎప్పుడు చేపడతారు..

టిడిపి ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి చందా మధు..

**.కరకగూడెం, సెప్టెంబర్ 7 (మనం న్యూస్):** బ్రిడ్జి నిర్మాణ మరమత్తు పనులు ఎప్పుడు చేపడతారని టిడిపి ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి చందా మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాయనపేట గ్రామానికి చెందిన జ్వరంతో బాధపడుతూ చనిపోయిన కొమరం లక్ష్మి మృతదేహాన్ని గ్రామంలోకి తీసుకువచ్చిన తీరు చూసి కంట్లో నీరు కారాయని ఆయన అన్నారు. చిరుమల్ల గ్రామపంచాయతీ రాయునిపేట గ్రామంలో కొమరం లక్ష్మి గత రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతూ భద్రాచలం వెళ్లడం జరిగినది.ఉదయం ఎనిమిది గంటలకు వారు చనిపోవడంతో శవాన్ని తీసుకుపోవడానికి ఆ కుటుంబ సభ్యులు పడ్డ బాధ వర్ణాతీతం అని ఆయన అన్నారు. పోయినసారి వచ్చినటువంటి వర్షాలకు అనేక రోడ్లు డ్యామేజ్ అయి వంతెనలు కోతకు గురై ఇప్పటికీ రెండు నెలలు దాటి పోతున్నకూడ కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు అని ఉన్నారు. గర్భిణీ స్త్రీలు, ఆరోగ్యం బాగా లేనటువంటి వారు ,స్కూల్ పిల్లలు బయటకు వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నటువంటి తీరు ఇటువంటి పరిస్థితులలో జ్వరాలు వచ్చిన వారు బయటకు వెళ్లాలంటే ఆలస్యం జరిగి రాకపోకలు లేక ప్రాణాలు కూడా పోవడం జరుగుతుంది అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని లేని పక్షంలో ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున





## ఇంటింటికి బీఆర్ఎస్... రేగ కాంతారావు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి...

**మండల అధ్యక్షుడు రావుల సోమయ్య**



**కరకగూడెం,**
**సెప్టెంబర్ 6 (మనం న్యూస్):**

కరకగూడెం మండలంలోని కొత్తగూడెం గ్రామపంచాయతీలో గోగ్గాలి వారి గుంపులో ఇంటింటికి బిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. రాబోయే ఎన్నికల్లో పినపాకలో రేగా కాంతారావును గెలిపించాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల సోమయ్య పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాల కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమం లో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అక్కిరెడ్డి వెంకట రెడ్డి స్థానిక సర్పంచ్ గోగ్గాలి నాగమణి నారాయణ ఉప సర్పంచ్ ఈసం సమ్మయ్య సోషల్ మీడియా అధ్యక్షులు,చిట్టీమల్ల ప్రవీణ్ కంగాల సారయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిటి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

అభివృద్ధి అంటేనే మెచ్చా ః ఎంపిపి



**అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 06 (మనం న్యూస్ ):** నియోజకవర్గంలో పలు బిటి రోడ్లకు నిధులు మంజూరు చేయించిన ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావుకు ఎంపీపీ జల్లిపల్లి.శ్రీరామమూర్తి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నందిపాడు –కొమరం వారి గుంపు 1 కి.మి 80.002), నందమూరి నగర్ – పేటమాలపల్లి 3.40 కి.మి. 2.72.00 3). రోడ్ – బిల్లుడు గూడెం 1.70 కి.మి 1.36.004), దిబ్బగూడెం – తాటి నాగుల గుంపు 1.0 కి.మి 80.005), కోయ గుంపు – బిల్లుడి గూడెం 1.70 కి.మి 1.196), మల్లాయి గూడెం – జగన్నాధపురం 4.30 కి.మి 3.44 .మొత్తం 13.10 కి.మి బిటి రోడ్లకు గాను 10.31 కోట్ల రూపాయలను ప్రత్యేక శ్రద్ధతో 6 బిటి రోడ్లను మంజూరు చేయించిన ందుకు అశ్వారావుపేట మండల ప్రజల తరపున ఎమ్మెల్యే మెచ్చా.నాగేశ్వర రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గ్రీన్ భద్రాద్రి కి లయన్ డా. గోళ్ళ భూపతి రావు ఆర్థిక సాయం



**భద్రాచలం,సెప్టెంబర్ 6 (మనం న్యూస్):** భద్రాచలం పట్టణంలో 2012 లో స్థాపించిబడిన గ్రీన్ భద్రాద్రి నిరాటంకంగా కొనసాగుతూ 2,5000 పైచిలుకు అవెన్యూ మొక్కలు నాటారు. ఇప్పుడు అవి పెద్దవై పాదాచారులకు నీడ, భద్రాచల వాసులుకు మంచి ప్రాణ వాయువును అందిస్తున్నాయి. ఇంతటి పెద్ద పర్యావరణ కార్యక్రమానికి అంతా తానై నిర్వహిస్తున్న లయన్ డాక్టర్. గోళ్ళ భూపతిరావు అభినందనీయుడు. అంతే కాకుండా గ్రీన్ భద్రాద్రి కి తన సేవలు అందిచడం, ఆర్థిక సహాయం చేయడం కూడా వీరి సేవా నిరతికి తార్కణం. బుధవారం గ్రీన్ భద్రాద్రి గౌరవ అధ్యక్షులు డా: గోళ్ళ భూపతి రావు ప్రస్తుత అధ్యక్షులు బెల్లంకొండ రాంబాబు, సంపంత్, సుబ్రహ్మాణ్యం, సూర్యనారాయణ, లాయర్ తిరుమల రావు లకు గ్రీన్ భద్రాద్రి అభివృద్ధి కి ఐదు వేల రూపాయలను అందించారని నిర్వాహకులు తెలిపారు.

## ఐకెపి కార్యాలయంలో యంత్ర లక్ష్మి పథకం ప్రారంభం





**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 06 ( మనం న్యూస్ ) :** మండల కేంద్రంలో ఐకెపి కార్యాలయంలో యంత్ర లక్ష్మి పథకాన్ని బుధవారం ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం రైతు బీమా, రైతుబంధు, పోడు రైతులకు కూడా రైతు బీమా, రైతు బంధు ఇవ్వడం జరిగిందని, చిన్నకారు రైతుల కోసం యంత్ర లక్ష్మి పథకం ద్వారా రైతులకు ఉపయోగపడే యంత్ర సామాన్లు అద్దెకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు, ఎంపీపీ సున్నం లలిత, జడ్పిటిసి భారత లావణ్య, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జర్నలిస్టుల డే



**పాల్వంచ, సెప్టెంబర్ 6(మనం న్యూస్) :** రాజ్యాంగ బద్దంగా దేశంలో ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలంటే ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిస్టులు ప్రముఖ పాత్ర పోషిస్తారని పాల్వంచ జర్నలిస్టులు అభిప్రాయం వ్యక్తం చేసారు. జర్నలిస్టుల డే సందర్భంగా పాల్వంచ ప్రెస్ క్లబ్ లో పాల్వంచ జర్నలిస్టులు బుధవారం కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల కొండలరావు రావు,ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని గౌరవం అధ్యక్షుడు రుద్రారపు సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షుడు పంజాల వెంకట్ గౌడ్ ట్రెజరర్ రజాక్,సీనియర్ జర్నలిస్టులు చంద్ర నర్సింహారావు, అబ్బురాం,రాళ్లబండి క్రుష్ణమూర్తి, పోటు పుల్లారావు, వీరభద్రం,కస్నా శ్రీను,అక్బర్,శనగ రామచందర్ రావు తదితరులు పాల్గొన్నారు

## అపరిచితులు తారసపడితే సమాచారం అందించండి

**..గుత్తికోయ కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ**
**ఇల్లందు డిఎస్పి రమణ మూర్తి**



**ఆళ్లపల్లి, సెప్టెంబర్ 6 (మనం న్యూస్) :** గత నెల కురిసిన భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా వా గ్ ు ల ు వంకలు పొంగి పొరలడంతో కిన్నెరసాని ఉగ్రరూపం దాల్చి గ్రామాలలోకి నీరు చేరడంతో మండల పరిధిలోని రాయపాడు గ్రామంలో వరద ప్రవాహం వల్ల నీట మునిగి నిరాశ్రయులైన గుత్తికోయ ల కుటుంబాలను డిఎస్పి రమణమూర్తి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోకి ఎవరైనా కొత్తగా వస్తే వారి వివరాలు తెలపాలన్నారు. పరిసర ప్రాంతాలలో కొత్తగా అపరిచితులు ఎవరైనా తారసపడిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. అనంతరం గుత్తికోయల 10 కుటుంబాలకు నిత్యసర సరుకులు 5 కేజీల బియ్యం కందిపప్పు, మంచి నూనె, కారం, పసుపు, ఉప్పు తదితర సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సిఐ ఇంద్రసేనారెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ రతీస్ కానిస్టేబుల్ కే. ఉపేందర్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు జాగ్రత్తలు తీసుకోండి

..ప్రజలకు ఎంపీడీవో రమాదేవి సూచన

**కూసుమంచి,సెప్టెంబర్ 6 ( మనం న్యూస్):** కూసుమంచి మండలంలో కురుస్తున్న వర్షాల వలన ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కూసుమంచి ఎంపీడీవో రమా దేవి సూచించారు , ముఖ్యంగా రైతులు తమ వ్యవసాయ పనులకు వెళ్లేటప్పుడు మోటర్లు వేసే దగ్గర కరెంటు షాక్ కొట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విష సర్పాల బారి నుండి కాపాడుకోవడం కోసం చేతి కర్ర తప్పనిసరిగా తీసుకువెళ్లాలని ,అదేవిధంగా కాళ్లకు చెప్పులు వేసుకోవాలని, ఇలా జాగ్రత్తలు తీసుకున్నట్లయితే విష సర్పాల నుండి కాపాడుకోవచ్చు అని సూచించారు. ఈ అకాల వర్షాల వలన ప్రజలకు విష జ్వరాలు సోకే ప్రమాదం ఉన్నందున , ప్రజలందరూ కూడా వర్షంలో తడవకుండా ,ఎక్కువ సమయం వర్షంలో బయట గడపకుండా , ఇండ్లలో ఉండేవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ వర్షాల వలన ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఎదురైనచో, వెంటనే అధికారులను సంప్రదించి వారి సహాయ సహకారాలు తీసుకోవా లని తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు కూడా ప్రజలకు అందుబాటులో ఉండి , వారి అవసరాలు తీర్చే విధంగా సహకరించాలని సూచించారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి నేను నిత్యం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని, కూసుమంచి మండల ఎంపీడీవో రమా దేవి తెలిపారు.



# శ్యామల వెంకటరెడ్డి జీవితం నేటి తరానికి ఆదర్శం

**భద్రాచలం, సెప్టెంబర్ 6 (మనం న్యూస్):** అమర జీవి కామ్రేడ్ శ్యామల వెంకటరెడ్డి జీవితం నేటి తారానికి ఆదర్శమని,ప్రజా పోరాటాలు విస్తృతంగా నిర్వహించడమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం రాష్ట్ర నాయకులు,మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నియోజకవర్గ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు.శ్యామల వెంకటరెడ్డి 27వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది.ఈ సభలో వారు మాట్లాడుతూ ఉమ్మడి భద్రాచలం డివిజన్ ఉద్యమ నిర్మాతల్లో కామ్రేడ్ శ్యామల వెంకటరెడ్డి ఒకరు అని అన్నారు. కామ్రేడ్ శ్యామల వెంకటరెడ్డి భద్రాచలం డివిజన్ లో రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని,తప్పుడు తూకంతో రైతులను దోపిడీ చేసే విధానానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించారని అన్నారు. రైతు పోరాటాలతోపాటు వ్యవసాయ కార్మికులకు కూలి రేట్లు పెంచాలని జరిగిన వర్గ పోరాటాలకు ఆయన అండగా నిలిచేవారని అన్నారు. రాజకీయంగా ఆయనను ఎదుర్కోలేని శత్రువులు రాడికల్ నక్సలైట్ గుండాలతో చేతులు కలిపి అత్యంత దారుణంగా హత్య చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే బ్రహ్మాచారి, జిల్లా కమిటీ సభ్యులు ఎం .రేణుక, బుఖ్య



రమేష్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, వై వెంకట రామారావు, పి. సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పూసుకుంట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**దమ్మపేట, సెప్టెంబర్ 6(మనం న్యూస్) :** మండలంలోని పట్వారి గూడెం పి.హెచ్.సి పరిధిలోని పూసుకుంట గ్రామంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కొండ రెడ్లకు రక్త పరీక్షలు బీపీ, షుగర్, వినేమియా పరీక్షలు నిర్వహించారు. గర్భిణీ స్త్రీలను పరీక్షించి మందులు ఇచ్చారు. చిన్నపిల్లలకు ఎత్తు, బరువు పరీక్షలు చేసి మందులు అందించారు. రక్త నమూనాలను జిల్లా కేంద్రానికి పంపించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మాట్లాడుతూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించటం ద్వారా ద్వారా రోగాల నుండి కాపాడుకోవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి డాక్టర్ మణికంఠ రెడ్డి, డాక్టర్ స్పందన, మలేరియా ప్రోగ్రామ్ ఇన్స్పెక్టర్ డాక్టర్ దివాకర్, మసూరిద్దీన్, అమూల్య, సుమా, హర్ష లక్ష్మమ్మ సునీత జానకమ్మ శ్యామల వాణి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలు కవిత మృతి అత్యంత విషాదకరం

**...టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు**



**ఆళ్లపల్లి, సెప్టెంబర్ 6 (మనం న్యూస్):** సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం సింగారెడ్డి పాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని ప్రధానోపాధ్యాయురాలు కవిత బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జె.ప్రేమ్ సింగ్, చాట్ల.శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల ఉపాధ్యాయురాలు మృతిచెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. కవిత మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వివాహ వేడుకకు హాజరైన తుమ్మల



**ఏన్కూరు, సెప్టెంబర్ 6(మనం న్యూస్):** మండలానికి చెందిన ప్రముఖుడు గుత్తా వెంకటేశ్వరరావు తనయుడు గుత్తా సాయిరాం వివాహ వేడుకకు తుమ్మల నాగేశ్వరరావు బుధవారం హాజరయ్యారు. ఈ మేరకు మండల కేంద్రంలోని వారి ఇంటికి వెళ్లి నూతన వరుడు సాయిరాంను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తుమ్మల తన అనుచరులను కలుసుకొని ఆత్మీయంగా పలకరించారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ నుండి అభ్యుదయ రైతు పురస్కార్ అవార్డు పొందిన హిమాంనగర్ గ్రామానికి చెందిన రైతు శ్రీహరిని శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వర్లు, మండల నాయకులు తాళ్లూరి అప్పారావు, మేడ ధర్మారావు, పులబాల నరసింహారావు, తోట రాధాకృష్ణ, మాదినేని లెనిన్, బానోత్ రామారావు, స్వర్ణ ప్రహ్లాదరావు, అమరనేని వీరభద్రం, జాగర్లమూడి సురేష్, ముక్తి వెంకటేశ్వర్లు, జనార్ధన్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆటో యూనియన్‌లో చేరికలు

**ఖమ్మం నగరం :** సిఐటియు అనుబంధం తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై విక్రం, జిల్లా కార్యదర్శి జిల్లా ఉపేందర్ సమక్షంలో వంద మంది కార్మికులు చేరారు. ఖమ్మం నగరం కేంద్రంలో మయూరి సెంటర్లో ప్రజలకు సానుకూలంగా వెళ్లే మార్గాలైన రమణగుట్ట కరుణగిరి బీసీ కాలనీ టీఎన్జీవో కాలనీ లకు ఆటోలు అడ్డా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లు విధిగా యూనిఫామ్ ధరిస్తూ ప్రయాణికుల తో మర్యాదగా మెలగాలన్నారు. ఆంధ్ర రాష్ట్రం తరహాలో ఆటో కార్మికులకు ప్రతి సంవత్సరం 10000 రూపాయలు ఆర్థిక సాయం చేయాలని, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో యూనియన్ నాయకులు దండగలు ఉపేందర్, హనుమంతరావు, సంగయ్య, డ్రైవర్లు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డులో సభ్యులుగా చేరండి

**... పథకాలను ఉపయోగించుకొండి ...జిల్లా అధ్యక్షులు వేల్పుల మల్లికార్జున్**

**దమ్మపేట, సెప్టెంబర్ 6(మనం న్యూస్):** ప్రతి కార్మికుడు సంక్షేమ బోర్డులో సభ్యులుగా చేరి పథకాలను ఉపయోగించుకోవాలని జిల్లా అధ్యక్షులు వేల్పుల మల్లికార్జున్ కోరారు. దమ్మపేట గ్రామంలో మంగళగిరి శ్రీను అధ్యకత న జరిగిన మండల పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన ప్రసంగించారు . ప్రతి కార్మికుడు ఈ శ్రమ్ కార్డు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి దండు ఆదినారాయణ, యూనియన్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కోకిలంపాటి వెంకటేశ్వర్లు, నాయకులు అనుముల సాయి, సున్నం



వినోద్ కుమార్, కోటిలింగం సత్యనారాయణ రమేష్, ప్రభాకర్, శ్రీను, మాధవరావు, రాజు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులు నల్ల బ్యాడ్జీలతో నిరసన



**దమ్మపేట, సెప్టెంబర్ 6(మనం న్యూస్) :** దమ్మపేట మండలంలో 3 1 గ్రామపంచాయతీల్లో గ్రామపంచాయతీ కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి బుధవారం నిరసన తెలిపారు. పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించుకుంటే ఈ నెల 24 నుండి మరోసారి సమ్మెకు పిలుపునిస్తామని తెలిపారు. ఐదో తారీకు నుండి పది వరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు ఉంటాయని, పంచాయతీ వార్డు నెంబర్ నుండి ఎమ్మెల్యే వరకు ఇళ్ల ముట్టడి నిరసన ఉంటుందని, అయినా ప్రభుత్వం స్పందించకుంటే ఈ నెల 24 నుండి మంచినీరు, పారిశుధ్యం, వీధిలైట్లు బందు చేసి సమ్మెలో పాల్గొంటామని కార్మికులు తెలిపారు.

# జర్నలిస్టులు ప్రజల ప్రతినిధులు

## ...రోటరీ క్లబ్ గవర్నర్ డాక్టర్ శంకర్ రెడ్డి

**భద్రాచలం, సెప్టెంబర్ 6( మనం న్యూస్ ):** జర్నలిస్టు ప్రజల ప్రతినిధులుగా అనేక సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తారని రోటరీ క్లబ్ రిట్వడ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ జర్నలిస్ట్ డే పురస్కరించుకొని పట్టణంలోని జర్నలిస్ట్ లను శాలువాలతో సత్కరించారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అఫ్ భద్రాచలం అధ్యక్షులు బి. వి రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి మొబగాపు ఆనంద్ కుమార్, టీ యూ డబ్ల్యూ జె ( ఐ జె యూ ) డివిజన్ అధ్యక్షులు తోకల నాగేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పోకల శ్రీనివాస్ తో పాటు భద్రాచలం పట్టణానికి చెందిన జర్నలిస్టు పాల్గొన్నారు.

**ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో............**



జర్నలిస్టు హక్కులు సాధన కోసం ఐక్యత అవసరం అని ప్రెస్ క్లబ్ అఫ్ భద్రాచలం అధ్యక్షులు బి. వి. రమణా రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ జర్నలిస్ట్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 6 న ప్రపంచ జర్నలిస్ట్ డే జరుపుకుంటున్నామని, జర్నలిస్ట్ లు సమాజ అభివృద్ధికి కీలక భూమిక పోషిస్తున్నారని అన్నారు . క్లబ్ సభ్యుల సమక్షంలో కేక్ కటింగ్ చేసారు. అనంతరం క్లబ్ లోని జర్నలిస్ట్ లను శాలువాలతో సత్కరించి మిఠాయులు పంచారు.

## శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**మధిర, సెప్టెంబర్6(మనం న్యూస్):** శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ వేడుకలను స్కూల్ కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపల్ బి అంజన బాబు ప్రారంభించి మాట్లాడుతూ నూతన విద్యా విధానంతో పాటు మన సంస్కృతి సంప్రదాయాలను కూడా ఈ తరం విద్యార్థులకు తెలియ జేయుట మన భాద్యత అని, దానిలోని భాగంగానే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలో వచ్చి ఉట్టి కొట్టి ఆనందించారు ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ చందు, ఉపాధ్యాయులు, విద్యార్థుల, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మండలంలో జనసేన నాయకుల పర్యటన



**పాల్వంచ సెప్టెంబర్ 6 (మన న్యూస్):** పాల్వంచ మండలం లోని బండ్రుగొండ దంతేలబోరు ఎస్ సి,కాలనీ గ్రామాల్లో జనసేన కొత్తగూడెం నియోజకవర్గ ఇంచార్జి వేముల కార్తిక్ పర్యటించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వారికి రాబోయే రోజుల్లో అండగా ఉంటాం అని తెలియచేశారు. రాబోయే ఎన్నికల్లో కొత్తగూడెం లో జనసేన పోటీ చేస్తుందని, గెలిపంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండలం ప్రెసిడెంట్ ఓలపల్లి రాంబాబు,దుర్గ..తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మృత్యుంజయ స్వామి వారి దేవాలయ కానుకుల హుండీ లెక్కింపు



**మధిర, సెప్టెంబర్6(మనం న్యూస్):**మధిర లో వేంచేసి ఉన్న శ్రీ మృత్యుంజయ స్వామి దేవాలయము దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఆర్ సమత, ఎండోమెంట్ ఈవో కొత్తూరు జగన్మోహన్రావు, శ్రీ మృత్యుంజయ స్వామి దేవాలయ మాజీ అధ్యక్షుడు వంకాయలపాటి నాగేశ్వరరావు, తదితరుల సమక్షంలో భక్తులు సమర్పించిన కానుకుల హుండీని లెక్కించారు. 149422/-రూపాయలు వచ్చినట్లు ఈవో జగన్ మోహన్ రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూజారి సత్యనారాయణ శర్మ, దేవాలయ సిబ్బంది రాధా, పబ్బతి రమేష్, సాయి భక్తులు, పాల్గొన్నారు.

## ఉబ్బన వెంకటరత్నాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు, సెప్టెంబర్ 06(మనం న్యూస్):** మండల పరిధిలోని అంబేద్కర్ నగర్ కు చెందిన బిఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు ఉబ్బన వెంకటరత్నం ఇటీవల అనారోగ్యానికి గురై ఖమ్మంలోని సంకల్ప హాస్పిటల్ లో వైద్యం పొందుతుండగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లతో మాట్లాడి తెలుసుకొని మెరుగైన వైద్యాన్ని అందించాలని కోరారు. ఈ క్రమంలో అనారోగ్యంతో వైద్యం పొందుతున్న కల్లూరుకి చెందిన పలువురిని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించారు. వీరితోపాటు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, పాలేపు రామారావు తదితరులున్నారు.

## పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారిని సరిత



**ఎర్రుపాలెం, సెప్టెంబర్ 6 ( మనం న్యూస్):** ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారిని సరిత బుధవారం ఎర్రుపాలెం మండలం కాచవరం గ్రామంలో రైతుల యొక్క పలు పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పంటల వివరాల నమోదును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాచవరం గ్రామంలో వరి ,మిర్చి, పత్తి మొదలగు పంటలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. పత్తి పంటలో రైతులు మొదటి దశలోనే రసం పీల్చే పురుగుల నివారణకు 1:4 నిష్పత్తిలో మోనోక్రోటోఫాస్ నీరు కాండంకు పోత పూయాలని, అలానే గులాబీ రంగు పురుగు ఉధృతి మరియు నివారణకు ఎకరానికి 8 లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మిర్చి పంటలో నల్ల తామర పురుగుల నివారణకు నీలం రంగు, పసుపు రంగు జిగురు అట్టలు ఏర్పాటు చేయాలని సూచించారు. మిరప పంటలో అక్కడక్కడ బంతి మరియు ఆముదం మొక్కలు వేయడం ద్వారా కొన్ని రకాల పురుగుల నివారణకు సహాయపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె విజయభాస్కర్ రెడ్డి, ఏఈఓ జిష్ణు, కాచవరం గ్రామ సర్పంచ్, రైతుబంధు సమితి సభ్యులు రహీం కృష్ణ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బ్రైట్ మైండ్ ప్లే స్కూల్లో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**మణుగూరు, సెప్టెంబర్ 6 (మనం న్యూస్) :** సుందరయ్య నగర్ లోని బ్రైట్ మైండ్ ప్లే స్కూల్లో కృష్ణ జన్మాష్టమిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు రాధాకృష్ణుని వేషాధరణతో అలరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గోపిక, కృష్ణులుగా అలకంరించారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొని కేరింతలు కొట్టారు. సంస్కృతి సంప్రదాయాలు ఉట్టి పడే విధంగా చిన్నారులు కోలాటాలు నిర్వహించారు. చిన్నారుల వేష దారణులు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, స్కూల్ కరస్పాండెంట్ రాంబాబు, టీచర్లు పాల్గొన్నారు.

## ఆర్కే ఫౌండేషన్ అనాధాశ్రమంలో అన్నదానం





**మధిర, సెప్టెంబర్ 6(మనం న్యూస్) :** రిటైర్డ్ టీచర్ ఊటుకూరు వేణుగోపాల రావు ఆర్థిక సహాయంతో మధిర రెడ్డి గార్డెన్స్ దగ్గర్లోని ఆర్కే ఫౌండేషన్ అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ వనమా కిరణ్ కుమార్, కార్యదర్శి లయన్ వంగవేటి రాజశేఖర్, కోశాధికారి లయన్ కాజా కిరణ్ కుమార్, కోఆర్డినేటర్ లయన్ చారుగుండ్ల వెంకట లక్ష్మీ నరసింహారావు (నరసింహమూర్తి), ఉపాధ్యక్షులు లయన్ కుంచం కృష్ణారావు, లయన్ దోర్నాల రామకృష్ణ, జ్యోతి, కాజా చక్రధర్ రావు, పాల్గొన్నారు

## పెంచిన నిత్యావసర ధరలను తగ్గించాలి సిపిఐ(ఎం) డిమాండ్



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 6(మనం న్యూస్):** ఆరు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యవసర ధరలను తక్షణమే తగ్గించాలని సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం మండలంలోని చెరువుమాదారం, నాచేపల్లి, అనాసాగరం, చెన్నారం, రాయగూడెం తదితరులు గ్రామాలలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం పెంచిన నిత్యవసర ధరలతో సామాన్య మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ధరల్ని తగ్గించాలన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 8న నేలకొండపల్లి మండల కేంద్రంలో చేపట్టనున్న ధర్నాలో ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు రచ్చ నరసింహారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, రాసాల కనకయ్య, మారుతి కొండలరావు, రాసాల నవీన్, ఎడ్ల తిరుపతిరావు, శివరాజు, గుత్తా లక్ష్మీనరసయ్య, పోట్ల భాస్కర్ రావు, ఎస్.కె నవాబ్, బీరెడ్డి యాకయ్య, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మాసోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ



**మణుగూరు, సెప్టెంబర్ 6 (మనం న్యూస్) :** వనామిడి తోగు అంగన్వాడి కేంద్రములో పోషణ మాసోత్సవం సందర్భంగా పోషణ మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లులు, పిల్లలు, అంగన్వాడి టీచర్స్ బి శ్యామల ,పి.స్వరూపరాణి, ఎన్. ధనలక్ష్మి. కే. సుజాత, యు నాగమణి, ఏ డబ్ల్యూ బేబిరాణి ఆశవర్కర్, ఎంఎల్ హెచ్ పీ బిందు, పూజర్ పాల్గొన్నారు.

# ఘనంగా జర్నలిస్టు డే సంబరాలు

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 6 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామం లో గల ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ ఆఫ్ మన బూర్గంపహాడ్ ఆధ్వర్యంలో జర్నలిస్టు డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. .ప్రెస్ క్లబ్ సభ్యులు అందరూ కలిసికట్టుగా కేకును కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. జర్నలిస్టు వేడుకలు సందడి సందడిగా జరిగాయి. ఈ సందర్భంగా సభ్యులందరూ ఒకరినొకరు పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జర్నలిస్టు డే సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ చంద్రశేఖర్ మాట్లాడుతూ జర్నలిస్టుగా సమాజంలో ఏ విధమైనటువంటి పాత్ర పోషించారో మిత్రులకు తెలియజేశారు. సామాన్యుడి కోసం అతని కి న్యాయం జరిగేందుకు ఎంతవరకైనా పాత్రికేయ మిత్రులు వెళ్లవచ్చని ఎటువంటి భయము వద్దని జర్నలిస్టుగా తన వృత్తి ధర్మాన్ని నిర్వహించాలని సూచించారు. అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాలంటే నికార్సైన వార్తలను రాయాలని, వార్తలు క్షేత్రస్థాయిలో సేకరణ చేయాలని అందరికీ జర్నలిస్ట్ అంటే ఆదర్శంగా ఉండాలని సూచనలు చేశారు. పలువురు మిత్రులు మాట్లాడుతూ అందరం ఎన్నో సంవత్సరాలుగా కలిసిమెలిసి జర్నలిస్టుగా ఈప్రెస్ క్లబ్ లో ఉంటున్నట్లుగా ఇదేవిధంగా మునుముందు కూడా కొనసాగాలని అందరూ కలిసిమెలిసి పనిచేయాలని ఒకరినొకరు



సహకరించుకుంటూ పదిమందికిఆదర్శంగా జర్నలిస్టుగా నిలబడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఆఫ్ మన బూర్గంపహాడ్ సభ్యులందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభ్యులందరికీ మిఠాయిలు ప్రెస్ క్లబ్ సింబల్ తో కలిగిన టీ షర్టు అందజేశారు.

# కోతుల బెడద నుండి ప్రజలను రక్షించాలి

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 6 (మనం న్యూస్):** ఆధునిక కాలంలో మనిషి విచక్షణారహితంగా చెట్లను అడవులను ధ్వంసం చేయడంతో కోతులు మానవ ఆవాసులపైకి దండయాత్ర చేయవలసిన అవసరం ఏర్పడింది. ఇల్లు, పంట పొలాలను చిందర వందర చేయడం పరిపాటైంది. గ్రామాల్లో కూరగాయల పండ్లు ఫలాల చెట్ల మీద పడి ధ్వంసం చేస్తున్నాయి. కోతుల వలన ఆరు బయట కూర్చోవాలన్నా అంట్లు బోలెలు కడిగే వాళ్ళు గానీ పిల్లలు ఆడుకోవాలని చాలా భయంగా మారింది. గ్రామ ప్రాంతాల్లో కోతులు బెడద ప్రదానంశంగా మారిందంటే అతిశక్తి కాదు. కోతల బెడద సమస్యపై 2016 డిసెంబర్ 29 న తెలంగాణ అసెంబ్లీ చర్చకు వచ్చింది . స్వయంగా ముఖ్యమంత్రి కోతులు బెడద తీవ్రంగా ఉందని ఒప్పుకున్నారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన 2021 నవంబర్ 29న ఈ సమస్యపై క్యాబినెట్ మీటింగ్ జరిగింది. డిసెంబర్ 1న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ రివ్యూ సమావేశం నిర్వహించారు. అధికారులు వారం రోజుల్లో గా పరిష్కార మార్గాలు సూచించాలని ఆదేశించారు. 19 నెలలు కావస్తున్నా కనీసం కార్యాచరణ లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇటీవల కాలంలో బూర్గంపహాడ్ గురుకుల పాఠశాలలో విద్యార్థులను కోతులు కరవపోవడము బెదిరించడం మీదికి వెళ్లడం వంటి పనులు చేసి భయాందోళనకు గురిచేశాయి. ప్రభుత్వం మాకు సంక్షేమ



పథకాలు ఇవ్వకపోయినా పర్వాలేదు కోతుల బెడద నుండి కాపాడాలని పిల్లల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు మొరపెట్టుకుంటున్నారు. సైరైజేషన్,(గర్భనిరోధం) పునరావాసం, అణిచివేయడం, తరలించడం వంటి ప్రక్రియల ద్వారా కోతులు బెడద నియంత్రించవచ్చునని పర్యావరణవేత్తలు నిపుణులు సూచిస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోతులు బెడద నుండి ప్రజలను రక్షించాలని కోరుతున్నారు.

## ఘనంగా జర్నలిస్ట్ దినోత్సవ వేడుకలు



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 6 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండలంలో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జర్నలిస్టుల బాధ్యతను, జర్నలిజం చేయాలనుకున్నా వారికి ఆత్మవిశ్వాసం కల్పిస్తూ వారి ఎదుగుదలకు కృషి చేస్తున్నటువంటి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంపన రమేష్, కార్యదర్శి దారం కోటిరెడ్డి లకు పుష్పగుచ్చంతో సభ్యులచే సన్మానం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు శ్రీనివాస్, రాజా,.నాగేశ్వరరావు, సుబ్బారెడ్డి, రమేష్, శ్రీనివాస్, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అరబ్బీ ట్యూటర్ల వేతనాలు పెంచండి

**–మైనార్టీ జిల్లా అద్యక్షులు ఎండీ యాకూబ్ పాషా – మైనార్టీ గురుకులాల కార్యదర్శికి లేఖ**

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 06 (మనంప్రతినిధి):** రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో పని చేస్తున్న అరబ్బీ ట్యూటర్ల వేతనాలను పెంచాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అద్యక్షులు ఎండీ యాకూబ్ పాషా బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర మైనారిటీ గురుకులాల సంస్థ కార్యదర్శి బి షఫీవుల్లాను లేఖ ద్వారా కోరారు. రాష్ట్రంలో 204 పాఠశాలలు, 204 కళాశాలలో అరబ్బీ నేర్పించటానికి ఆలిమ్, హాఫీజ్ లు పని చేస్తున్నారని, వీరికి గౌరవ వేతనంగా నెలకు కేవలం 6 వేలు మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా పాఠశాలకు, కళాశాలకు ఒకే ఒక్క ట్యూటర్ ను నియమించటంతో గంట మాత్రమే విద్యార్దులకు ఖురాన్ నేర్పించటం జరుగుతుందని, దీని కారణంగా మైనార్టీ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు పూర్తి స్థాయిలో ఆద్యాత్మిక విద్యను పొందలేకపోతున్నారని, మైనార్టీ గురుకులాల ప్రధాన లక్ష్యం నేరవేరటం లేదని ఆవేదన వ్యక్తం



చేశారు. కావున ప్రభుత్వం తక్షణమే స్పందించి అరబ్బీ ట్యూటర్లకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో సమానంగా గుర్తించి, వారికి వేతనాలు పెంచుతూ పూర్తి స్థాయిలో వారిని ఉపాధ్యాయులుగా పని చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరారు.

## శునకం అవస్థ చూసి స్పందించిన ఉదయ్ కుమార్

**భద్రాచలం, సెప్టెంబర్ 6( మనం న్యూస్):** ఒక వీధి శునకం తలకు ప్లాస్టిక్ డబ్బా చిక్కుకొని గత 10 రోజులుగా టౌన్ పోలీస్ స్టేషన్,కోర్టు , తాసిల్దార్ ఆఫీసు, సబ్ జైలు ప్రాంతంలో తిరుగుతోంది. శునకం అవస్థను చూసి డబ్బా తీయాలి అని పలువురు ప్రయత్నించారు. అయినా అది చిక్కక పోవడం తో , స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సు ఎస్ పి సి ఏ మెంబర్ అయిన ఏలిపే ఉదయ కుమార్ కు సమాచారం అందించారు. ఆయన మూడు రోజులుగా ప్రయత్నం చేయగా,





బుధవారం నాడు రెవెన్యూ గెస్ట్ హౌస్ ముందు ఉన్న రూములో ఉండడం గమనించి చంటి , కిట్టు అనే యువకుల సహాయముతో వల వేసి పట్టుకున్నారు. దాని మెడకు వున్న డబ్బాను తొలగించారు. గత పది రోజులుగా ఆహారం నీరు లేక ఆ శునకం నిరసించి పోయింది . తలకు ఉన్న ప్లాస్టిక్ డబ్బాను తొలగించడంతో శునకం స్వేచ్ఛగా జీవిస్తుందని అక్కడ ఉన్న పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

## శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న కొత్వాల



**పాల్వంచ, సెప్టెంబర్ 6 ( మనం న్యూస్):** శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో బుధవారం జరిగిన వేడుకల్లో డీసీఎంఎస్ ,వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. బి ఆర్ ఎస్, నాయకులు కుమ్మరికుంట్ల నాగా గృహంలో జరిగిన కార్యక్రమంలో చిన్ని కృష్ణుని వేషధారణలో వున్న ఆయన కుమారుని అభినందించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్,నాయకులు నారకట్ల రాజశేఖర్, షేక్ మదార్, షేక్ బాషా, షేక్ సైదులు, కిరణ్, అజిత్, రమేష్, జక్కం శ్రీను, పట్టా బాబు, జగన్నాధం, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరం...

### మండలంలో పోషణ వారోత్సవాలు..

**కరకగూడెం, సెప్టెంబర్ 6 (మనం న్యూస్) :** కరకగూడెం మండలం పద్మాపురం గ్రామపంచాయతీ పరిధిలోని మొగలితోగు గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రములో పోషణ మా సొత్సవం సందర్భంగా సెప్టెంబర్ – 1. నుండి 9 వరకు తల్లులకు సంపూర్ణ ఆరోగ్యమే




లక్ష్యంగా అంగన్ వాడి కేంద్రాల్లో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సు ర్యాలీ ద్వారా తల్లులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమానికి తల్లులు, పిల్లలు, అంగన్వాడి టీచర్స్ సుజాత సూపర్వైజర్ పాల్గొన్నారు.

## సీనియర్ భవన నిర్మాణ కార్మికుడు పురము మల్లేష్ మృతి

## నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు

## కమటం వెంకటేశ్వరరావు

అశ్వాపురం, సెప్టెంబర్ 6 (మనం న్యూస్) : అశ్వాపురం మండలం మొండికుంట గ్రామం చెందిన సీనియర్ భవన నిర్మాణ కార్మికుడు పురము మల్లేష్ ఆకస్మికంగా మృతి చెందడం బాధాకరమని.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు అన్నారు,బుధవారం



ఉదయం అశ్వాపురం మండలం మొండికుంట లో పురము మల్లేష్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుడి కుటుంబానికి,మొండికుంట భవన నిర్మాణ కార్మికుల సంఘం తరఫున 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో మొండికుంట నిర్మాణ కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షులు చుంచు వీరాలు, మొండికుంట భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు సర్వ కృష్ణ, మొండికుంట భవనిర్మాణ కార్మికుల సహాయ కార్యదర్శులు, పశల ప్రభాకర్, చుంచు కొమరయ్య, దారపు శ్రీను, దేవేందర్,

# సండ్రతోనే గ్రామాల అభివృద్ధి

## అభివృద్ధికి మళ్ళీ పట్టం కడతామంటున్న పెద్దకోరుకోండి గ్రామస్తులు



**కల్లూరు సెప్టెంబర్ 06 (మనం న్యూస్):** సండ్రతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, అభివృద్ధికి మళ్ళీ పట్టం కడతామని పెద్దకోరుకోండి గ్రామస్థులు ముక్తకంఠంతో పేర్కొన్నారు. మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామంలో బుధవారం మాదిరాజు అన్నంరాజు ఇంటివద్ద ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి, చేపట్టనున్న అభివృద్ధి పనుల విషయమై నాయకులతో మాట్లాడి సమీక్షించారు. అభివృద్ధితో గ్రామాల స్వరూపాన్ని మార్చిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉంటామని, సత్తుపల్లి నియోజకవర్గంలో ఇప్పటికే మూడుసార్లు గెలుపొందిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యని మళ్ళీ శాసనసభ్యులుగా గెలిపించుకొని శాసనసభకు పంపించే క్రమంలో మా వంతు కృషి చేస్తామని గ్రామస్తులు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాలేపు రామారావు, కనగాల వెంకటరావు, జడ్పీటీసీ కట్ట అజయ్ కుమార్, ఎంపీటీసీ చిట్టిబాబు, ఇస్సాకు, మచ్చ హనుమంతురావు, వెంకటేశ్వరరావు, తాళ్లూరి అచ్చయ్య, తాళ్లూరి శ్రీనివాసరావు, వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి, వేమిరెడ్డి వెంకటేశ్వరరా రెడ్డి, వేమిరెడ్డి రామకోటిరెడ్డి, ఇరికి పుల్లయ్య, తాళ్లూరి నరసింహారావు తదితరులున్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మోటివేషన్ క్లాసులు

### ..నిర్వహించిన మణుగూరు లయన్స్ క్లబ్



**మణుగూరు, సెప్టెంబర్ 6 (మనం న్యూస్) :** ప్రభుత్వ జూనియర్ కళాశాల, మణుగూరు నందు లయన్స్ క్లబ్ మణుగూరు వారి ఆధ్వర్యంలో మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, శ్రీ విద్య టెక్నో కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల, మణుగూరు ప్రిన్సిపాల్ యూసఫ్ అధ్యక్షత వహించటం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చక్రపాణి పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు కొన్ని సూచనలు, సలహాలు చేశారు. రోజూ న్యూస్ పేపర్స్, మ్యాగజైన్స్ చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. సామాజిక మాధ్యమాలను సక్రమమైన మార్గంలో ఉపయోగించుకొని జీవితంలో విజయం సాధించాలని అన్నారు. కంప్యూటర్, పరిజ్ఞానాన్ని అందరూ పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో లయన్స్ క్లబ్ అధ్యక్షులు పూర్ణచందర్ రావు , హరిబాబుగారు, కళాశాలల ఆధాపక, అధ్యాపకేతర సిబ్బంది, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# క్రాంతి విద్యాలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**భద్రాచలం ,సెప్టెంబర్ 6( మనం న్యూస్ ):** కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని క్రాంతి విద్యాలయంలో క్రాంతి విద్యా సంస్థల కరస్పాండెట్ సమత శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా క్రాంతి విద్యా సంస్థల డైరెక్టర్ సోమరౌతు శ్రీనివాసరావు పాల్గొని ప్రసంగించారు. కృష్ణాష్టమి వేడుకలు అనేవి భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు నేటి తరం తెలుసు కొనవలసినటువంటి ఎన్నో విషయాలను తెలుసుకోవచ్చునని, మంచి-చెడుల విచక్షణము, ధర్మానికి- అధర్మానికి మధ్య గల భేదాలను తెలుసుకోవడానికి జీవన సాఫల్యం అంతరార్థాన్ని గ్రహించడానికి శ్రీ కృష్ణుని జీవన విధానం దోహదపడుతుందని అభిప్రాయ పడ్డారు. ఈ వేడుకలలో విద్యార్థులు వివిధ సాంప్రదాయ వేషధారణలలో అలరించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన గోకులం వేడుక లలో శ్రీ కృష్ణ, గోపికల వేషధారులై విద్యార్థులు ఉత్సాహంగా ఉట్టి కొట్టు వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన పిండిప్రోలు ఆడపడుచులు

### ...అమ్మవారికి నైవేద్యం సమర్పించిన భక్తులు
### ...సిరిసంపదలతో తులతూగాలని వేడుకోలు





**తిరుమలాయపాలెం,**
**సెప్టెంబర్ 6 (మనం న్యూస్):**
ఆడపడుచుల బోనాలతో పిండిప్రోలు గ్రామం మురిసిపోయింది. ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక సంబరం వెల్లివిరిసింది. ముత్యాలమ్మ తల్లికి బోనం సమర్పించి భక్తజనం తరించిపోయారు. బోనం సమర్పించిన తమను చల్లగా చూడాలని, ఎలాంటి మహమ్మారి తమకు తగలకుండా కాపాడాలని అమ్మవారిని వేడుకున్నారు. బుధవారం తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో గ్రామ సర్పంచ్ నామ ప్రసాద్ ఆధ్వర్యంలో ముత్యాలమ్మ తల్లి పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముత్యాలమ్మ తల్లి గుడి దగ్గర తెలంగాణ సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి తమ ఇండ్లలో నుంచి బోనాలను ఎత్తుకుని సంతోషంగా అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా చిన్నారులు సైతం బోనాలు ఎత్తుకుని ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ నామ ప్రసాద్ ఉప సర్పంచ్ గోపోజి ఆశీర్వాదం ఎంపిటిసి పులిగుజ్జు వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు సొసైటీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు గ్రామ పెద్దలు దొడ్డ గురవయ్య పసలాది ముత్తయ్య పదముత్తు సంజీవరావు పప్పుల నరసింహారావు గోపోజి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఉదయనిది స్టాలిన్ దిష్టిబొమ్మ దగ్ధం



**కల్లూరు, సెప్టెంబర్ 6( మనం న్యూస్):** సనాతన ధర్మం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తమిళనాడు ముఖ్యమంత్రి కుమారుడు ఉదయనిది స్టాలిన్ దిష్టిబొమ్మను బిజెపి మండల అధ్యక్షుడు గుమ్మ రామకృష్ణ ఆధ్వర్యంలో మండల ప్రధాన కూడలి అంబేద్కర్ సెంటర్ నందు దగ్ధం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, ఖమ్మం ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మాదుగుల చిన్ని కృష్ణ మాట్లాడుతూ హిందూ ధర్మం పై తమిళనాడు ముఖ్యమంత్రి తనయుడు ఉదయనిది స్టాలిన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండపునేని అనిల్ కుమార్, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు భీమరాజ్, తుమ్మలపూడి పెద్ద పుల్లారావు, పానుగంటి కృష్ణ ,గుంటక రాజు, జి.ప్రశాంత్ తదితరులు పాల్గొనడం జరిగినది.

## తహశీల్దార్ కి కాపు సంఘం నాయకుల వినతి



**అశ్వాపురం సెప్టెంబర్ 6 (మనం న్యూస్) :** ఎటువంటి షరతులు లేకుండా మున్నూరు కాపు సర్టిఫికేట్స్ అర్హులు అందరికీ అందచేయాలని తహశీల్దార్ రమాదేవికి మండల మున్నురు కాపు సంఘం అధ్యక్షుడు కమటం వేంకటేశ్వరరావు అధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అద్యక్షుడు పర్వత నరేశ్,సంఘ నాయకులు సుంకర సురేందర్,ఊసా అనిల్, కనితం ఉపేందర్,తోట శ్రీనివాస్,కొల భాస్కర్ నాయుడు,రామలింగేశ్వర రావు మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సీనియర్నాయకులు దాగె సత్యంను పరామర్శించిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 6(మనం న్యూస్) :** సత్తుపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గాదె సత్యం గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నారు . విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గాదె సత్యనారాయణ స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహేష్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం – కిరండూల్ మధ్య కొత్త రైల్వే లైన్ కు ఎఫ్ఎల్ఎస్ మంజూరు

**– ప్రాజెక్టు మొత్తం వ్యయం దాదాపు రూ . 3,240 కోట్లు**

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 06( మనంప్రతినిధి):** కొత్తగూడెం – కిరండూల్ మధ్య కొత్త రైల్వే లైన్ కు ఎఫ్ఎల్ఎస్ మంజూరైనట్లు, ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయం దాదాపు రూ . 3,240 కోట్లు ఉందని ఎస్ సి ఆర్ చీఫ్ పబ్లిసిటీ అధికారి శ్రీనివాస్ బుధవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. రైల్వే మంత్రిత్వ శాఖ రైళ్ల అనుసంధాన్ని బలోపేతం చేసేందుకు ప్రత్యేక దృష్టిని సారించి , తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 15 కొత్త రైల్వే లైన్ల కోసం ఫైనల్ లొకేషన్ సర్వే ( ఎఫ్.ఎల్.ఎస్ ) ను మంజూరు చేసింది .ఈ లైన్లు మొత్తం కలిపి దాదాపు 2,647 కి.మీ దూరం వరకు విస్తరించి ఉన్నాయి . వీటి అంచనా వ్యయం సుమారు రూ 50848 కోట్లు . ఇవి కాకుండా నిర్మాణపు అంచనా వ్యయం సుమారు రూ 32,695 కోట్లతో దాదాపు 2,588 కి.మీ.లమేర డబ్లింగ్ , ట్రిప్లింగ్ మరియు క్వాడ్రాప్లింగ్ కోసం మరో 11 ప్రాజెక్టులకు ఎఫ్ఎల్ఎస్ మంజూరు చేయబడ్డాయి . రైల్వే మంత్రిత్వ శాఖ ఫైనల్ లొకేషన్ సర్వే ( ఎఫ్.ఎల్.ఎస్ ) మంజూరు చేసిన ముఖ్యమైన ప్రాజెక్టు లలో కొత్తగూడెం కిరండూల్ నూతన రైల్వే లైన్ ఒకటి. ఈ ముఖ్యమైన లైను దాదాపు 180 కి.మీ.ల మేర విస్తరించి ఉంది. వీటి అంచనా వ్యయం సుమారు రూ .3,240 కోట్లు. తెలంగాణ , ఛత్తీస్గఢ్ రాష్ట్రాలలో ఉన్న మారుమూల గిరిజన ప్రాంతాలను అనుసంధానించడానికి ఈ లైన్ సహాయపడుతుంది . ఇప్పటివరకు అనుసంధానం కాని ప్రాంతాలను రైలు నెట్ వర్క్ పరిధిలోకి తీసుకురావడానికి కొత్త రైల్వే లైన్ ఉపయోగపడుతుంది . మొదటిసారిగా అనేక కొత్త ప్రదేశాలను అనుసంధానించడమే కాకుండా కొత్త రైల్వే లైన్ ఈ ప్రాంతం సామాజిక – ఆర్థిక అభివృద్ధికి ఉపయోగపడుతుంది . ఇది తెలంగాణ రాష్ట్రం నుండి ఛత్తీస్గఢ్ మీదుగా ఒరిస్సాకు ప్రయాణీకుల రాకపోకల్లో సహాయం చేస్తుంది. వ్యవసాయం , వ్యాపారం , విద్య , పర్యాటకం , ఆరోగ్య సంరక్షణ మొదలైన



బహుళ కార్యకలాపాలకు కూడా సహాయం చేస్తుంది . తెలంగాణ , ఛత్తీస్గఢ్ రాష్ట్రాలలో సుసంపన్నమైన మినరల్ బెల్ట్ , పారిశ్రామిక ప్రాంతాల గుండా వెళుతుంది .ఈ ప్రాంతాల నుండి సమర్థవంతమైన సరుకు రవాణాను అందించడంలో ఇది సులభతరం చేస్తుంది .ఈ కొత్త రైలు మార్గం ఈ ప్రాంతం గుండా ప్యాసింజర్ రైలు కార్యకలాపాలను పెంచడంలో కూడా సహాయపడుతుంది . రైల్వే మంత్రిత్వ శాఖ తెలంగాణలోని రైలు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సారించింది . ఇందులో భాగం గా గత 9 ఏళ్లలో రాష్ట్రానికి రైల్వే బడ్జెట్ కేటాయింపులో 2014–15లో 258 కోట్ల నుంచి రూ .4,418 కోట్లు అంటే దాదాపు 17 రెట్లు పెరిగాయి తద్వారా రాష్ట్రంలో కొత్త రైలు మౌలిక సదుపాయాల కల్పనకు దారితీసింది . గత తొమ్మిదేళ్లలో రాష్ట్రంలో రైల్వే నెట్వర్ క దాదాపు 575 కిలోమీటర్ల నూతన రైల్వే లైన్ జోడించబడింది .15 నూతన రైల్వే లైన్ల కోసం ఫైనల్ లొకేషన్ సర్వే మంజూరు చేయడం వల్ల రాష్ట్రంలో రైలు అభివృద్ధికి మరింత ఊతమిచ్చే అవకాశం కలిగింది.

## యువత ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి తహసీల్దార్ వెంకటేశ్వర్లు



**మధిర, సెప్టెంబర్ 6(మనం న్యూస్):** తొలిసారి ఓటుహక్కు పొందిన యువత తాము ఓటు వేయడమే కాకుండా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని ప్రజలకు చైతన్యం కల్పించాలని మధిర తహసీల్దార్ వెంకటేశ్వర్లు కోరారు. మధిరపట్టణంలోని శ్రీనిధి డిగ్రీకళాశాలలో ఓటింగ్ అవగాహన సదస్సు మధిర తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి వై ప్రభాకర్ ల ఆధ్వర్యంలో కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్ మాట్లాడుతూ ఓటు అనేది వజ్రాయుధం దీనిని సక్రమంగా ఉపయోగించుకొని మన సమస్యలు తీర్చగల మంచి నాయకులను ఎన్నుకోవాలని సూచించారు.అనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శర్మ, సీనియర్ లెక్చరర్ రవికుమార్, పాఠశాల విద్యాశాఖ నుంచి ఎంఈఓ వై ప్రభాకర్, సీనియర్ గణిత ఉపాధ్యాయులు బుస్సా కోటేశ్వరరావు, మేడేపల్లి శ్రీనివాసరావు లకు ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జయకృష్ణ, రెవిన్యూ సిబ్బంది, శ్రీనిధి ప్రిన్సిపాల్ శ్యాంకుమార్, కళాశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నూతన వధువును ఆశీర్వదించిన సండ్ర



**సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 6 ( మనం న్యూస్ ) :** సత్తుపల్లి పట్టణం అడపా సత్యనారాయణ వీధిలో నివాసం ఉంటున్న కోట రాంబాబు – భారతి ల కుమార్తె కోట భవాని వివాహము సందర్భంగా ప్రధానం కార్యక్రమానికి ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య హాజరై వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు , బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్కే రఫీ , అమరవరపు కృష్ణారావు , బెల్లంకొండ రాము మరికంటి శ్రీను , చింతల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో మోటివేషనల్ ప్రోగ్రాం

**సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 6 ( మనం న్యూస్ ) :** సత్తుపల్లి గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఎంసెట్ –2023 కౌన్సిలింగ్, మేనేజ్ మెంట్ ద్వారా అడ్మిషన్స్ పొందిన విద్యార్థినీ, విద్యార్థులకు మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం అయిన సందర్భముగా కళాశాల ఆడిటోరియం భవనంలో మోటివేషనల్ ప్రోగ్రాం నిర్వహించారు. డాక్టర్.రామకిషన్ డిప్యూటీ డ్రగ్ కంట్రోలర్ (భారతదేశం) ముఖ్య అతిధిగా పాల్గొని స్వాగతోపన్యాసం చేశారు. జ్ఞానంతో మిమ్మల్ని మీరు ఆయుధం చేసుకోండి, అది రేపు మీ గొప్ప బలం అవుతుంది, విద్య అనేది నేర్చుకోవడం విద్య అధ్యాపకుల పర్యవేక్షణలో జరుగుతుంది. తెలివితేటలు, మేధాసంపత్తి వున్న విద్యార్థులను విద్యాలయ సమయంలో సిద్దాంతపరమైన ఆచరణాత్మక అంశాల వ్యూహాత్మక బోధన ద్వారా విజయవంతమైన విద్యార్థులుగా చేస్తామని కళాశాల నుండి మీ గ్రాడ్యుయేషన్ పూర్తి చేయడం ఖచ్చితంగా ఒక అద్భుతమైన మైలురాయిగా ఉంటుందని చెప్పారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత రాజ్యసభ సభ్యులు, సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి.అన్విద మాట్లాడుతూ తమ కళాశాలలో చదివిన అనేక మంది విద్యార్థులు భారతదేశంలోనూ, విదేశాలలోనూ అనేక ప్రఖ్యాత సంస్థలలో ఉన్నత స్థానాలలో వున్నారని తెలియజేయటం చాలా అనందంగా ఉందనానరు. వారు అనేక అంశాలలో విజయవంతమయ్యారని, ప్రస్తుత విద్యార్థులందరూ విజయం సాధించి అదే ఉన్నత శిఖరానికి కూడా చేరాలని ఆకాంక్షించారు. సాయిస్ఫూర్తి క్యాంపస్ ప్రతి విద్యార్థికి అపరిమితమైన అవకాశాన్ని అందిస్తుందన్నారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో అడ్మిషన్స్ పొందిన విద్యార్థులకు మీ గ్రాడ్యుయేషన్ విద్య పూర్తి కాగానే తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకొనేలా తయారు చేస్తామని చెప్పారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్.చెన్నుపాటి.విజయకుమార్ మాట్లాడుతూ ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నాణ్యమైన విద్య కోసం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల మీద నమ్మకంతో అడ్మిషన్స్ పొందిన ప్రతి విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేసారు. కళాశాల సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్.ఎస్ కె. మీరా సాహెబ్ , కళాశాల చీఫ్ కౌన్సిలర్ కె.వి జవహర్ మాట్లాడుతూ 'విద్యార్థి' అంటే అభ్యాసకుడు కళాశాల కల్పించే



నాణ్యమైన వసతులను విద్యార్థులు సక్రమంగా ఉపయోగించుకోవాలని సూచించారు. కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్(సి ఎస్ ఈ )విభాగాధిపతి ఎస్ కె .యాకూబ్ మాట్లాడుతూ విద్యార్థినీ,విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో మెరుగైన ఉపాధి అవకాశాలు పొందుటకు ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్ కోర్సులు ఎంతో కష్టపడి చదవడంతో పాటు మంచి పట్టు సాధించాలని చెప్పారు. కళాశాల పరీక్షల విభాగాధిపతి పి .శేఖర్ బాబు మాట్లాడుతూ యూనివవర్సిటీ ఆడకామిక్ ప్యాట్రన్ కు సంబంధించిన విషయాలను కూలంకుషంగా వివరించారు.అన్నిబ్రాంచీల విభాగాధిపతులు, డిప్లొమా డీన్ టి.రాంబాబు విద్యార్థినీ,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి వి వి విద్యాలయంలో కృష్ణాష్టమి వేడుకలు



**సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 6(మనం న్యూస్) :** సత్తుపల్లి వివి విద్యాలయం నందు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా కృష్ణుడు, గోపికల వేషదారణలో చిన్నారులు అలరించారు. కృష్ణాష్టమి లో భాగంగా స్కూల్ నందు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్ని కృష్ణులు గోపికలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# భద్రాచలం – మల్కన్ గిరి కొత్త రైల్వే లైన్ కు ఎఫ్ఎల్ఎస్ మంజూరు

–ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం దాదాపు రూ . 3,592 కోట్లు

–భద్రాచలం టెంపుల్ టౌన్ ను మెయిన్ లైన్ రైల్వే నెట్ వర్క్ తో అనుసంధానం

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 06 (మనం ప్రతినిధి):** భద్రాచలం – మల్కన్ గిరి కొత్త రైల్వే లైన్ కు ఎఫ్ఎల్ఎస్ మంజూరైనట్లు, ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం దాదాపు రూ . 3,592 కోట్లుగా ఉన్నట్లు ఎస్ సి ఆర్ చీఫ్ పబ్లిసిటీ అధికారి శ్రీనివాస్ బుధవారం మీడియాకు తెలిపారు.రైల్వే మంత్రిత్వ శాఖ రైళ్ల అనుసంధాన్ని బలోపేతం చేసేందుకు ప్రత్యేక దృష్టిని సారించి , తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 15 కొత్త రైల్వే లైన్ల కోసం ఫైనల్ లొకేషన్ సర్వే ( ఎఫ్.ఎల్.ఎస్) ని మంజూరు చేసింది . ఈ లైన్లు మొత్తం కలిపి దాదాపు 2,647 కి.మీ దూరం వరకు విస్తరించి ఉన్నాయి మరియు వీటి అంచనా వ్యయం సుమారు రూ 50848 కోట్లు . ఇవి కాకుండా నిర్మాణపు అంచనా వ్యయం సుమారు రూ 32 .695 కోట్లతో దాదాపు 2,588 కి.మీ.లమేర డబ్లింగ్ , ట్రిప్లింగ్ మరియు క్వాడ్రాప్లింగ్ కోసం మరో 11 ప్రాజెక్టులకు ఎఫ్ఎల్ఎస్ మంజూరు చేయబడ్డాయి . రైల్వే మంత్రిత్వ శాఖ ఫైనల్ లొకేషన్ సర్వే మంజూరు చేసిన ముఖ్యమైన ప్రాజెక్టులలో భద్రాచలం ( పాండురంగాపురం ) –మల్కనగిరి ( జునాగఢ్ ) కొత్త రైల్వే లైన్ ఒకటి .ఈ ముఖ్యమైన లైను దాదాపు 186 మేర విస్తరించే అవకాశము ఉంది మరియు దీని నిర్మాణపు అంచనా వ్యయం సుమారు రూ .3,592 కోట్లు ఈ లైన్ భద్రాచలం టెంపుల్ టౌన్ను మెయిన్ లైన్ రైలు నెట్ వర్క్ తో కలుపుతుంది . భద్రాచలం ఆలయాన్ని ఛత్తీస్గఢ్ మీదుగా ఒరిస్సాలోని మెయిన్ లైన్తో అనుసంధానించడానికి నూతన రైల్వే లైన్ సహాయపడుతుంది .దీని వలన రైలు అనుసంధానంతో మొదటిసారిగా అనేక కొత్త ప్రదేశాలను కలుపడమే కాకుండా , ఈ ప్రాంతం యొక్క సామాజిక – ఆర్థిక అభివృద్ధికి ఉపయోగపడుతుంది . ఇది తెలంగాణ రాష్ట్రం నుండి ఛత్తీస్గఢ్ మీదుగా ఒరిస్సాకు ప్రయాణీకుల



రాకపోకలలో సహాయం చేయడంతోపాటు వ్యవసాయం , వ్యాపారం , విద్య , పర్యాటకం , ఆరోగ్య సంరక్షణ మొదలైన బహుళ కార్యకలాపాలకు కూడా సహాయం చేస్తుంది . తెలంగాణా మరియు ఒరిస్సా రాష్ట్రాలలోని గనులు మరియు పరిశ్రమలకు మరియు సముద్ర ఓడరేవుల కలిగిన కాకినాడ మధ్య దూరాన్ని తగ్గించడానికి కూడా ఈ లైన్ సులభతరం చేస్తుంది . ఈ నూతన రైలు మార్గం ప్రయాణీకుల మరియు సరుకు రవాణా రెండింటినీ పెంచడంలో దోహదపడుతుంది .

## వృత్తి శిక్షణా కోర్సుల శిక్షకుల కోసం ధరఖాస్తులు ఆహ్వానం

### ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్



**ఇల్లందు, సెప్టెంబర్ 06 (మనం న్యూస్)**: ఇల్లందు సింగరేణి సేవాసమితి ఆధ్వర్యం లో 2023-24 సంవత్సరం కు గాను ఇల్లందు టేకులపల్లి ఉపరితల గనుల ప్రభావిత ప్రాంతాలు పట్టణ నిరుద్యోగ మహిళలకు నిర్వహించే వివిధ వృత్తి శిక్షణ కోర్స్ లైన టైలరింగ్,బ్యూటీషియన్,మగ్గం, కంప్యూటర్, కోర్స్ లో 3 నెలల పాటు శిక్షణ ఇచ్చేందుకు అనుభవం,అర్హత కలిగిన శిక్షకుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా జి.యం జాన్ ఆనంద్ ఒక ప్రకటన లో తెలిపారు. కావలసిన అర్హతలు:1. 10వ తరగతి పాస్ అయివుండాలి.2. సంభందిత కోర్స్ నందు 1 సంవత్సరం బోధన అనుభవం కలిగి వుండాలి.3. సంవత్సరం డిప్లమా/సర్టిఫికెట్ కోర్స్ సంభందిత ట్రేడ్/కోర్స్ లలో చేసినవారికి ప్రాదాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## శ్మశాన వాటికలో బోరు ఏర్పాటుకు ఆర్థిక సాయం



**వైరా రూరల్, సెప్టెంబర్ 6(మనం న్యూస్) :** వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఎరుకల కులానికి చెందిన శ్మశాన వాటికలో బోరు వేయించుకొనుటకు వైరా పట్టణ కాంగ్రెస్ నాయకులు దార్న రాజశేఖర్ 25000/- రూపాయలు సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పనితి సైదులు, వీరంశెట్టి సీతారాములు, దార్ల శేఖర్, దుగ్గిరాల జాకోబు, దుగ్గిరాల ఎలీషా, దుగ్గిరాల నాగేశ్వరరావు, దుగ్గిరాల బాలస్వామి, దుగ్గిరాల సామేలు, దుగ్గిరాల ఫ్రాన్సిస్, బునాద్రి నవీన్, దుగ్గిరాల మహేష్, దుగ్గిరాల సురేష్, చర్ల లాలయ్య పాల్గొన్నారు.

## ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ కొమర్రాజు మాధవరావు కు ఘన సన్మానం



**ఖమ్మం, సెప్టెంబర్ 6(మనం న్యూస్) :** మాజీ రాష్ట్రపతి మరియు విద్యావేత్త , భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతని పురస్కరించుకొని సెప్టెంబర్ 5 మంగళవారం జూబ్లీ క్లబ్ లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు గ్రహీత పారుపల్లి సురేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ రిటైర్డ్ ఉపాధ్యాయుడు మరియు స్వర సుధ అధ్యక్షులు , ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ కొమర్రాజు మాధవరావు ను ఘనంగా శాలవతో సన్మానించి మెమెంట్ అందజేశారు . ఈ సందర్భంగా మాజీ ఉప విద్యాధికారి బసవరాజు , స్వర సుధ ఉపాధ్యక్షులు వివి రెడ్డి , కోశాధికారి పి జె వినయ్ కుమార్ , ఆర్గనైజర్ కార్యదర్శి వి శ్రీనివాసరావు , సభ్యులు యాదగిరి తో పాటు మరికొందరు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## బహుజన ప్రజాస్వామ్య విద్యార్థి సమాఖ్య రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### - గోపె వినయ్ కుమార్




**ఖమ్మం, సెప్టెంబర్ 6(మనం న్యూస్) :** ఖనాపురం హవేలి లో బి.డి.ఎస్.యాఫ్ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల సాయి కృష్ణ అధ్యక్షతన జరిగినది . ఈ సందర్భంగా ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి గోపె వినయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల విద్యా కొనసాగించాలని పక్క రాష్ట్రంలో కొనసాగుతున్న అమ్మఒడి ఈ రాష్ట్రంలో కొనసాగించాలని డిమాండ్ చేశారు . స్కూళ్లలో కళాశాలలో సరైన వసతు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు . తక్షణమే ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని రూపొందిస్తామని అన్నారు . రాష్ట్ర అధ్యక్షులు వడ్ల సాయి కృష్ణ మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో 22 , 23వ తేదీలలో రాష్ట్ర మహాసభలను ఈనెల నిర్వహిస్తున్నామని , ఆ మాసభల్లో విద్యార్థుల ఫీజు రిమెంబర్స్ , మరియు ప్రభుత్వ కళాశాలలో ఆంగ్ల విద్యపై చర్చించి ఈ ప్రభుత్వము మీద ఒత్తిడి తీసుకువచ్చి ఆ హక్కులను సాధిస్తామని అన్నారు . ఈ రాష్ట్ర మహాసభలను విద్యార్థులందరూ జయప్రదం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి పొడకంటి సుందరయ్య , జిల్లా అధ్యక్షులు పొడకండి హనుమయ్య , జిల్లా నాయకులు మిట్టకోల దినేష్ తదిరులు పాల్గొన్నారు .

## షాదీఖానాకు నిధుల విడుదల పట్ల మైనార్టీల హర్షం

### మంత్రి పువ్వాడ చిత్రపటానికి పాలాభిషేకం




**ఖమ్మం, సెప్టెంబర్ 6(మనం న్యూస్) :** నగరంలో ముస్లిం మైనార్టీలకు అండగా నిలబడుతూ నూతన షాది ఖానాకు 40కోట్ల విలువగల భూమిని కేటాయించి, భవన నిర్మాణానికి 4 కోట్లు విడుదల చేయడం పట్ల ముస్లిం సోదరులు మైనార్టీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి పువ్వాడ అజయ్ ఖాన్ మైనార్టీల పట్ల ఉన్న చిత్తశుద్ధి మరో మారు నిరూపితమైందని, ఖమ్మం షాధీఖానా ప్రాంతం వద్ద బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ తాజుద్దీన్ అద్యక్షతన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకులు ఎండీ.ఖమర్, శౌకత్ అలి, మక్బూల్ , మహబూబ్ అలి, సిటీ సెంట్రల్ లైబ్రరీ చైర్మన్ మహమ్మద్ అశ్రిఫ్ జనరల్ సెక్రటరీ ఇశాక్, మహమ్మద్ తౌసిఫ్ (బాబీ), మైనార్టీ నాయకులు మాట్లాడారు. ఖమ్మం నగరంలో ముస్లిం మైనార్టీలకు మా మంత్రి వర్యులు పువ్వాడ అజయ్ ఖాన్ అండగా నిలబడుతూ.. నూతన షాది ఖానాకు 40కోట్ల విలువగల భూమిని కేటాయించి, భవన నిర్మాణానికి 4 కోట్లు విడుదల చేయడం హర్షనీయ మన్నారు. రానున్న ఎన్నికల్లో మైనార్టీ పక్షపాతి అజయ్ అన్నను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు..

## ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ బి.వెంకటేశ్వర్లుకు అన్యాయం

### వెంటనే ఆయనను కొనసాగించాలి: ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్రు నాయక్



**ఖమ్మం, సెప్టెంబర్ 6(మనం న్యూస్) :** జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి. వెంకటేశ్వర్లు కేవలం 3 నెలల వ్యవధిలో పదోన్నతి పొందే అవకాశం ఉండగా , ఆయన స్థానంలో మరొకరిని సూపరింటెండెంట్గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం అన్యాయమని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణోత్ భద్రునాయక్ పేర్కొన్నారు. బుధవారం ఎల్ హెచ్‌పిఎస్ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి. వెంకటేశ్వర్లు సూపరింటెండెంట్ హోదాతో నిత్యం ఆసుపత్రి సిబ్బందికి మాత్రమే అందుబాటులో ఉండటం కాకుండా సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుండే వారని తెలిపారు . అంతేకాకుండా ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని 10 అవార్డులు సాధించడంలో, ఖమ్మం ఆసుపత్రిని నెంబర్వన్ గా తీర్చిదిద్దడంలో డాక్టర్ బి. వెంకటేశ్వర్లు పాత్ర అమోఘమన్నారు. అటువంటి అంకితభావం గల సూపరింటెండెంట్ గిరిజన వ్యక్తి కావడం వల్లనే పదోన్నతి లభించకుండా కొందరు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు . ఖమ్మంకు మెడికల్ కాలేజీ రానున్న నేపథ్యంలో ఆసుపత్రిని ఆ కాలేజీకి అప్పగించే విషయంలో ఉత్తర్వు జారీకాగా , మరో ప్రక్క మరొకరిని సూపరింటెండెంట్ గా నియమిస్తూ ఉత్తర్వు రావడం అయోమయానికి గురిచేస్తోందన్నారు . ఇదిలా ఉండగా సూపరింటెండెంట్ గా పదోన్నతి పొందనున్న డాక్టర్ సీనియారిటీలో 93 స్థానంలో ఉన్నారని వివరించారు . ప్రస్తుతం ఆసుపత్రిక సూపరింటెండెంట్ గా కిరణ్ కుమార్ వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. వెంటనే ఈ తప్పును సరిచేసి డాక్టర్ బి. వెంకటేశ్వర్లును సూపరింటెండెంట్ గా కొనసాగించాలని , 3 నెలలు ఆనంతరం ఆయన పదోన్నతి ప్రక్రియ పూర్తియిన తరువాత కొత్త వారిని సూపరింటెండెంట్గా నియమించుకోవచ్చని తెలిపారు . లేనిపక్షంలో లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గిరిజన అధికారులపై జరుగుతున్న వివక్షపై ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భానోత్ కోటేశ్ నాయక్ , జిల్లా ప్రధాన కార్యదర్శి రాము నాయక్ , జిల్లా ఉపాధ్యక్షులు జంపా నాయక్ , సింగరేణి ప్రభావిత ప్రాంతాల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నందు నాయక్ , ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఉపేంద్ర బాయి , సలహాదారులు కిషన్ నాయక్ , జిల్లా నాయకులు వీరన్న నాయక్ , రవీంద్ర నాయక్ , రాము నాయక్ , అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు .

## స్మార్ట్ కిడ్జ్ లో వేడుకగా శ్రీ కృష్ణాష్టమి





**ఖమ్మం, సెప్టెంబర్ 6(మనం న్యూస్) :** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో బుధవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల చిన్నారులు చిన్ని కృష్ణుడు ,గోపికలు, రాధ వేషధారణలో అలరించారు. పిల్లనగ్రోవి ఊదుతూన్న చిన్ని కృష్ణుని చుట్టూ గోపికలు చేరి నృత్యాలు చేసే సన్నివేశాలు అబ్బురపరిచాయి. చిన్నారులు ఉట్టి కొట్టే వేడుకల్లో ఆనందోత్సవాలతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ శ్రీ కృష్ణాష్టమి వేడుకలు చిన్నారుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు నేటితరం విద్యార్థులకు తెలియజేసేందుకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అన్ని సంస్కృతులకు చెందిన వేడుకలు పాఠశాలలో నిర్వహించడం ద్వారా వివిధ ఆచారాల వ్యవహారాలు విద్యార్థులు తెలుసుకునే అవకాశం లభిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**ఖమ్మం, సెప్టెంబర్ 6(మనం న్యూస్) :** ఖమ్మం పట్టణం విడివోస్ కాలనీలోని రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. డైరెక్టర్ నాగేంద్రకుమార్ మాట్లాడుతూ ద్వాపర యుగంలో జన్మించిన శ్రీ కృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తారని అందుకే ఆయనను అందరూ ఇష్ట దైవంగా కొలుస్తారన్నారు. మహాభారత యుద్ధాన్ని ముందుకు నడిపించిన మార్గదర్శి, దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ అన్న గీతోపదేశంతో మానవాళికి దిశానిర్దేశం చేశారు. శ్రీ కృష్ణ భగవానుడు అని విద్యార్థుల సమక్షంలో ఇలా ప్రతి పండుగ వేడుకను జరుపుకోవటం వలన మన భారతీయ సాంప్రదాయల పట్ల విద్యార్థులకు అవగాహన పెరుగుతుందన్నారు. డైరెక్టర్ నీలిమ, శ్రీధర్‌రావు మాట్లాడుతూ శ్రీ కృష్ణుడు జన్మదినప్రాముఖ్యతను గురించి చిన్నారులకు తెలియజేసారు. ప్రిన్సిపాల్ టి. గోపాలక్రిష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## రెజోనెన్స్ శ్రీనగర్ లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**ఖమ్మం, సెప్టెంబర్ 6(మనం న్యూస్) :** స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజోనెన్స్ స్కూల్‌లో "శ్రీకృష్ణ జన్మాష్టమి" వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడు, గోపికల వేషాదారణలో కనువిందు చేసిన చిన్నారులకు బహుమతులను అందించి వారిని ఉత్సాహపరిచారు. పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ చిన్నికృష్ణుల, గోపికల వేషాదారణలో వచ్చి అందరిని ఆనందపరిచిన విద్యార్థి,విద్యార్థులను అభినందిరచారు. రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో విద్య, వినయం, క్రమశిక్షణతో పాటు భారతీయ సంస్కృతి సాంప్రదాయలలోని అద్భుతమైన విలువలను విద్యార్థి దశ నుంచే అందిస్తామని తెలిపారు. అందరికి శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కృష్ణవేణి, పాఠశాల ప్రిన్సిపాల్ యం.ప్రసన్నరావు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేసారు.

## సర్వజ్ఞ పాఠశాలలో ఘనంగా కష్ణాష్టమి వేడుకలు

**ఖమ్మం, సెప్టెంబర్ 6(మనం న్యూస్) :** స్థానిక వీడియోస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాలలో కష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, నీలిమ విద్యార్థులకు కష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ కష్ణుడు పుట్టినరోజు సందర్భంగా ఈ వేడుకను జరుపుకుంటామని, కష్ణాష్టమి ప్రాముఖ్యతను తెలియజేశారు. పంచ కట్టుకొని కొప్పులో నెమలి కొంచెం మెడలో ముత్యాల హారాలు వేసుకొని అచ్చంగా చిన్ని కష్ణుడిలా తయారవుతారని తెలిపారు. చిన్నపిల్లలతో కష్ణుడు గోపికలు వస్తాదారణలో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించామని, ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ప్రిన్సిపల్ కె.మానస, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.




## శ్రీచైతన్య ఇంటర్నేషనల్ పాఠశాలలో ఘనంగా శ్రీక్రిష్ణ జన్మాష్టమి వేడుకలు

**ఖమ్మం, సెప్టెంబర్ 6(మనం న్యూస్) :** స్థానిక మమత ఆసుపత్రి రోడ్‌నందుగల శ్రీచైతన్య ఇంటర్నేషనల్ పాఠశాలలో బుధవారం శ్రీక్రిష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారుల శ్రీక్రిష్ణ వేషధారణలో వినూత్న రీతిలో అలంకరించుకొని చూపరులను ఆకట్టుకున్నారు. బుడిబుడి నడకలతో చేతిలో పిల్లనగ్రోవి, తలపై నెమలి ఫింఛంతో క్రిష్ణుడి వేషధారణలో ఉన్న చిన్నారులను చూసి తల్లిదండ్రులు ముగ్దులయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన శ్రీచైతన్య విద్యాసంస్థల ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ పాఠశాలలో శ్రీక్రిష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించడం అభినందనీయమన్నారు. చిన్నారుల వేషధారణ నాటి చిన్నారి శ్రీక్రిష్ణుడిని తలపించే విధంగా ఉందన్నారు. డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పాఠశాలలో ఇటువంటి వేడుకలను నిర్వహించాలన్నారు. విచిత్ర వేషధారణలో ఉన్న చిన్నారులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డి.జి.యం. చేతన్ మాధూర్, ఆర్.ఐ. జయప్రకాశ్, పాఠశాల ప్రిన్సిపాల్స్



టిఎల్ఎన్.శర్మ, రాజ్‌కుమార్ జోషి, ఏడుకోండలు, వైస్‌ప్రిన్సిపాల్స్ రామాకృష్ణరెడ్డి, సురేష్, డీన్స్, కె.వి.ఆర్, రాజశేఖర రెడ్డి, నవీన్, రామారావు, లక్ష్మీనరసింహ,నరేష్, ప్రైమరీ ఇన్‌చార్జ్ హిమబిందు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పరమ హంస ఆచార్యను తక్షణమే అరెస్టు చేయాలి

### కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ డిమాండ్



**ఖమ్మం, సెప్టెంబర్ 06(మనం న్యూస్) :** తమిళ నాడుకు చెందిన శాసన సభ్యులు ఉదయనిధి తలను నరికితే పది కోట్ల రూపాయల నగదు సుఫారి ప్రకటించి హత్య నేరానికి పాల్పడిన పరమ హంస ఆచార్యపై తక్షణమే హత్యాయత్నం కేసును నమోదు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ డిమాండ్ చేశారు. బుధవారం నాడు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో మనోహర్ మాట్లాడుతూ సనాతన ధర్మం ముమ్మాటికి మనుషుల అసమానతలు సృష్టించిందని అందుకే రాజారాం మోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం వంటి సామాజిక సంఘ సంస్కర్తలు పోరాటాలు చేశారని అన్నారు. భర్త చనిపోతే భార్యను చితి మంటలలో వేసిన సనాతధర్మం ఆచారాలను దేశ ప్రజలు పాటించాల్సిన అవసరం లేదన్నారు. సనాతన ధర్మం అంటే కేవలం బ్రాహ్మణీయ ఆధిపత్యశక్తుల ధర్మమేనని, సమధర్మమంటే భారత రాజ్యాంగం కల్పించిన హక్కులని వారు చెప్పారు. కుల, లింగ అసమానతలు పశువుల కంటే నీచంగా మనుషుల్ని చూసిన మానవీయ సంస్కృతి సనాతన ధర్మంలో ఉందన్నారు. ఈ అసమానతలు ఉన్న సనాతన ధర్మానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. పరమహంస స్వామీజీ సత్యం, ప్రేమ, మానవీయతను ప్రచారం చేయాల్సి ఉండగా హత్యలు చేయించే హంతకులుగా మాట్లాడవద్దన్నారు తక్షణమే పరమహంసను అరెస్టు చేయాలన్నారు. ఒక భావం వ్యక్తం చేసినప్పుడు భౌతిక దాడుల ద్వారా, విద్వేషాలు రెచ్చగొట్టడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలనుకొని ఈ రకమైన వ్యాఖ్యలు చేశారని ఆయన విమర్శించారు. పరమహంస వ్యాఖ్యలను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలన్నారు.



## పొంగులేటి క్యాంపు కార్యాలయంలో మువ్వా జన్మదిన వేడుకలు

**ఖమ్మం, సెప్టెంబర్ 6(మనం న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం మాజీ డీసీసీబీ ఛైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మువ్వా విజయబాబు జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పొంగులేటి శీనన్న, మువ్వా విజయబాబు అభిమానులు వందల సంఖ్యలో తరలివచ్చారు. మువ్వాతో పొంగులేటి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్ల చల్లగా ఉండాలని, రాజకీయాల్లో మరింత ఉన్నతస్థాయికి ఎదగాలని కోరుకుంటున్నట్లు ఈ సందర్భంగా పొంగులేటి పేర్కొన్నారు.

## ఎంపీ నామ శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు

### అధర్మం పై ధర్మానిదే విజయం



**ఖమ్మం, సెప్టెంబర్ 06(మనం బ్యూరో):** ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. పండుగ పర్వ దినాన్ని ప్రజలంతా భక్తి శ్రద్ధలతో ఆనందంతో సాంప్రదాయ బద్దంగా ఘనంగా జరువుకోవాలని అకాక్షించారు.కృష్ణుడు మానవునిగా జన్మించి అధర్మాౌ పై ధర్మాౌగా ఎలా విజయం సాదించారో ప్రపంచ మానవాళికి తెలియజేశారని అన్నారు. అన్ని కాలాల్లో ధర్మొక్కటే చెక్కు చెదరకుండా ఉంటుందని , మానవాళికి ధర్మ మార్గమొక్కటే ఆచరణీయమని శ్రీకృష్ణుడు తెలియజేశారని చెప్పారు. పండుగ వేళ దైవం అనుగ్రహం ప్రతి ఒక్కరికి లభించాలని అన్నారు.

# మహబూబాబాద్

## కాంగ్రెస్ లోకి చేరిన కార్యకర్తలు
### పార్టీలోకి ఆహ్వానించిన ఝాన్సీ రెడ్డి

**పెద్దవంగర, సెప్టెంబరు 6, (మనం న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు కోసం మేము సైతం అంటూ ఇతర పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరారు. బుధవారం రోజున మండలంలోని మోత్య తండా, పోచంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన



కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కండువా కప్పి స్వాగతించారు, మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో బానోత్ కైక, మరియు భూక్య పంతులు, మాజీ వార్డు సభ్యులు సంతోష్, నవీన్, ప్రవీణ్, నరేష్, నరసింహ, శ్రీను, దేవేందర్, సిద్దు చేరారు, ఈ కార్యక్రమంలో కుందూర్ మదన్ మోహన్ రెడ్డి, బానోత్ భాస్కర్, ఓరుగంటి సతీష్, కనుకుంట్ల నరేష్, పన్నీర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## క్రిమినల్ నేరాలపై విద్యార్థులకు అవగాహన..
### –దంతాలపల్లి ఎస్ఐ రమేష్ బాబు

**దంతాలపల్లి, సెప్టెంబర్06 (మనం న్యూస్):** దంతాలపల్లి లో విద్యార్థులకు క్రిమినల్ నేరాలపై, ఆన్లైన్ గేమ్స్ పై గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించిన దంతాలపల్లి ఎస్ఐ రమేష్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



విద్యార్థులు క్రిమినల్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. క్రిమినల్ నేరాల బారిన పడవద్దని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు ఆన్లైన్ గేమ్స్, ఫ్రీఫైర్ లాంటి గేమ్స్ ఆడడం చట్టపరంగా నేరమైనవని అన్నారు. అలాంటి ఆటల వలన, మానసిక రోగాల బారినపడి పిచ్చివారిగా మారే ప్రమాదాలు ఉన్నాయాని అన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లలో అలాంటి గేమ్స్ ఆడకూడదని అన్నారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు సెల్ ఫోన్లు వాడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శంకర్,గణేష్,వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం...

**కురవి, సెప్టెంబర్ 06 (మనం న్యూస్):** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా మంగళవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్లో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా కురవి మండలంలోని సూధనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న చిన్నం ప్రదీప్ కుమార్ (తెలుగు పండిట్ )గత 14 సంవత్సరాల నుండి పలు రకాల కృత్యాలతో విద్యను అందిస్తూ విద్యార్థులను సర్వోన్నతులుగా తీర్చిదిద్దుతున్నందున అతన్ని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, ఎమ్మెల్యే శంకర్ నాయక్ ,కలెక్టర్ కె. శశాంక , డి ఈ ఓ రామారావు సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ అవార్డుతో తనపై బాధ్యత మరింత పెరిగినట్లు అయిందన్నారు. తాను జీవితాంతం విద్యార్థుల అభ్యున్నతికై కృషి చేస్తానని అన్నారు.



## ఏజెన్సీ మండలం అభివృద్ధికి ప్రణాళిక : కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్, సెప్టెంబర్, 06(మనం ప్రతినిధి):** మారుమూల ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రణాళిక బద్దంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. బుధవారం ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మారుమూల ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ కార్యక్రమం క్రింద గంగారం మండలం ఎంపిక చేసినందున వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేంద్ర ప్రభుత్వ అధికారులు నీతి ఆయోగ్ సి.ఈ.ఓ. సుబ్రహ్మణ్యం, సెక్రెటరీ రాధ పాల్గొనగా కలెక్టర్ మండల స్థాయి అధికారులతో పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ... అభివృద్ధికి నోచుకోని వెనుకబడిన ప్రాంతాలుగా భారతదేశంలో 500 గుర్తించడం జరిగిందని, అందులో తెలంగాణ రాష్ట్రంలో 10 మండలాలు ఉండగా జిల్లాలో గంగారం ఒకటన్నారు. మండల సమగ్ర అభివృద్ధి పై సంబంధిత 39 అంశాలపై అధికారులతో సమీక్షించారు.గంగారం మండల అభివృద్ధి పై ప్రస్తుత అభివృద్ధి నివేదికను త్వరితగతిన అందించాలన్నారు. అధికారులు కు సెప్టెంబర్1,2 తేదీలలో హైదరాబాద్ లోని రాజేందర్ నగర్ లో రూరల్ డెవలప్మెంట్ లో నీతి ఆయోగ్ దృష్టి పెట్టే అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు.భవిష్యత్ కార్యకలాపాల కొరకు చేపట్టవలసిన అభివృద్ధి పై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఇవ్వాలన్నారు.విద్య, వైద్యం,విద్యుత్, త్రాగునీరు, రహదారులు వంటి మౌలిక సదుపాయాలను కల్పించాల్సి ఉందన్నారు.విద్యలో ఫలితాలు, వైద్యంలో కాన్పుల ప్రగతి,ఉచిత సేవలు, వ్యవసాయం లో కిసాన్ వికాస యోజన, ఉద్యాన వనాలు, మత్స్యకారుల అభివృద్ధి, ప్రత్యామ్నాయ వాణిజ్య పంటలు, భూసార పరీక్షలు , త్రాగునీరు సౌకర్యాలు, రహదారులు, లింక్ రోడ్లు, గ్రామీణాభివృద్ధి, పెన్షన్లు, ఉపాధిహామీ పథకం,



గృహనిర్మాణం, కమ్యూనికేషన్స్, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు , సంక్షేమ పథకాలు, మహిళా శిశు సంక్షేమం, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ, అంగన్వాడీ కేంద్రాల ప్రగతిలో బాలల ఆరోగ్యం, మరుగుదొడ్ల సౌకర్యాలు, ఇంటింటికి త్రాగునీరు సరఫరా పలు అంశాలపై దృష్టి పెట్టి సమూల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని చెప్పారు.తొలుత ప్రాధాన్యత గల ప్రాథమిక అవసరాలను కల్పించేందుకు పనులను సత్వరమే గుర్తించి చేపట్టేందుకు...నివేదిక అందించాలన్నారు.సుదీర్ఘ కాలంగా పరిష్కారం కాని పనులపై , దీర్ఘ కాలిక సమస్యలపై నివేదిక ఇవ్వాలన్నారు.సాధించిన ప్రగతిని ర్యాంక్ ల వారీగా గుర్తిస్తారని, పనితీరును బట్టి నిధులు మంజూరు కానున్నందున అధికారులు అంకితభావంతో సేవాలందించాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సి.పి.ఓ.సుబ్బారావు, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, పి.హెచ్.సి. డాక్టర్ ప్రత్యూష, ఎంపీడీఓ అపర్ణ, సి.డి.పి.ఓ. నీలోఫర్ అజ్మీ, వ్యవసాయ మండల అధికారి ఉదయ్, మండల ఉద్యాన అధికారి విష్ణు, మిషన్ భగీరథ ఇంట్రా ఏ.ఈ. గణేష్, పంచాయతీ రాజ్ ఏ.ఈ. యస్వంత్, ఏ.పి.ఎం.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో ఆర్యవైశ్యులు ముందున్నారు

### వాసవీ క్లబ్, వాసవీ క్లబ్ వనితల సేవలు వెల కట్టలేనివి
### ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవ ప్రదమైనది
### తొర్రూరు వాసవీ క్లబ్, వాసవీ వనితా క్లబ్ ల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సత్కరించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తొర్రూరు, సెప్టెంబర్ 6( మనం న్యూస్):** సామాజిక సేవలో ఆర్యవైశ్యులు ముందున్నారు. అనేక సేవా కార్యక్రమాలతో తమ ధాతృత్వాన్ని చాటుకుంటున్నారు. అలాగే తొర్రూరు లో వాసవీ క్లబ్, వాసవీ వనితా క్లబ్ ల సేవలు వెల కట్టలేనివి. వారిని అభినందిస్తున్నాను. ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవ ప్రదమైనది. గురువులను దేవుడితో సమానంగా చూసే సంస్కృతి మనది. అందుకే ప్రతి ఏటా గురువులను సత్కరించుకుంటున్నాం. నేను కూడా ఇంతకుముందే మా చిన్ననాటి గురువుకు పాదాభివందనాలు చేసి, ఆయన ఆశీర్వాదం తీసుకుని వచ్చాను. అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తొర్రూరు వాసవీ క్లబ్, వాసవీ వనితా క్లబ్ ల ఆధ్వర్యంలో జరిగిన గురుజూపోత్సవంలో పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను మంత్రి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, కేవలం వ్యాపారమే లక్ష్యంగా కాకుండా, సేవా కార్యక్రమాల్లో కూడా ఆర్యవైశ్యులు ముందున్నారన్నారు. వారితో తనకు మొదటినుంచీ ఉన్న అనుబంధాన్ని మంత్రి గుర్తు చేసుకున్నారు. తాను అందరినీ సమానంగా చూస్తూ వస్తున్నానని, అన్ని వర్గాల ప్రజలకు హానీ చేయకుండా పని చేస్తున్నందుననే, తనను ప్రజలు ఇంకా ఆదరిస్తున్నారని ఆయన అన్నారు. అలాగే తొర్రూరు పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని చెప్పారు. మరింత అభివృద్ధి చేయడానికి మరో అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. కాగా, తొర్రూరు వాసవీ క్లబ్, వాసవీ వనితా క్లబ్ ల సేవలను మంత్రి ఎర్రబెల్లి అభినందించారు. వాసవీ క్లబ్ తొర్రూరు, వాసవీ క్లబ్ వనిత తొర్రూరు అధ్యక్షులు వజినపల్లి అనిల్ కుమార్, వజినపల్లి దీప అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రామిని శ్రీనివాస్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ గోపారపు రామా ఉపేందర్, జిల్లా ఇన్చార్జ్ ప్రొద్దుటూరి గౌరీ శంకర్, జోన్ చైర్మన్ గార్లపాటి నిఖిల్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్, కాటన్ ఇండస్ట్రీస్ రాష్ట్ర ప్రతినిధి రేవూరి వెంకన్న, క్లబ్ ప్రధాన కార్యదర్శులు చిదిరాల నవీన్ కుమార్, చీదర నీలిమ కోశాధికారులు చీదర మహేష్, చిదిరాల గీత, ఉపాధ్యక్షుడు బిజ్జాల అనిల్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మచ్చ సోమయ్య, వాసవి దేవస్థాన కమిటీ అధ్యక్షుడు చలువాది సత్యనారాయణ, ప్రోగ్రాం కన్వీనర్ తమ్మి రమేష్, కో–కన్వీనర్లు గంగిశెట్టి రమేష్, భోనగిరి వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



**గూడూరు, సెప్టెంబర్ 6(మనం న్యూస్) :** మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కళ్యాణాలక్ష్మి షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే శ్రీ బానోత్ శంకర్ నాయక్ బుధవారం లబ్ధిదారులకు అందచేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చే కురుస్తున్న గొప్ప సీఎం కేసీఆర్ అని అన్నారు. లబ్ధి పొందని వారు ఎవరు ఉన్నా రాబోయే కాలంలో వారికి తప్పకుండా లబ్ధి చేకూరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపీ, వైస్ ఎంపిపీ, మండల అధ్యక్ష కార్యదర్శులు, చైర్మన్ లు, వైస్ చైర్మన్ లు, వర్కింగ్ ప్రెసిడెంట్, అధికార ప్రతినిధులు, కోఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీ ఫోరమ్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ మండల, పట్టణ ముఖ్యనాయకులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## మానవ హక్కుల పరిరక్షణ కమిటీ నియోజకవర్గ అధ్యక్షుడుగా పోలంపల్లి రమణ శర్మ



**దంతాలపల్లి, సెప్టెంబర్06(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల పరిరక్షణ కమిటీ డోర్నకల్ నియోజక వర్గ అధ్యక్షునిగా దంతాలపల్లి మండల పెద్దముప్పారం గ్రామానికి చెందిన పొలంపల్లి రమణ శర్మను బుధవారం నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. వి లక్ష్మీ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రమణ శర్మ మాట్లాడుతూ ప్రతి మనిషికి జీవించే హక్కుతో పాటు భారత రాజ్యాంగం మానవులకు వివిధ రకాల హక్కుల కల్పించిందని, వాటిని పరిరక్షించడానికి ప్రభుత్వం వారు మానవ హక్కుల చట్టాలు ఏర్పాటు చేశారని అన్నారు. మానవ హక్కుల అత్యంత విలువైనవి గా భావించాలి అన్నారు. ఎవరైనా మానవ హక్కులను ఉల్లగింస్తే చట్టపర్యంగా కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. తన నియామకానికి సహకరించిన పెద్దలు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్ వి లక్ష్మీ, తెలంగాణ రాష్ట్ర సెక్రెటరీ కృష్ణమాచారి,శ్రీరామ్ శర్మ ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

## కేసీఆర్, రెడ్యానాయక్ చిత్రపటానికి పాలాభిషేకం



**దంతాలపల్లి, సెప్టెంబర్06(మనం న్యూస్):** నిధానపురం గ్రామ నూతన యాదవ కమిటీ అధ్యక్షులు ఐలయ్య ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలో ముఖ్యమంత్రి కెసిఆర్, కేటీఆర్, ఎమ్మెల్యే రెడ్యానాయక్ చిత్రపటానికి నేడు ఘనంగా పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్, రెడ్యానాయక్ గొప్ప పరిపాలన దక్షిత గలవారని అన్నారు. మళ్ళీ వారే గెలుపొందాలని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ దుబాకుల వెంకన్న, టిఆర్ఎస్ మండల మాజీ ఉపాధ్యక్షులు దుండి వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిల్ల రామకృష్ణ, నిదానపురం ఉపసర్పంచ్ దుండి ఐలయ్య, బిఆర్ యస్ నాయకులు రామాంర్సయ్య,లింగమల్లు రాచకొండ రామ్మూర్తి, గ్రామ యాదవ సొసైటీ సభ్యులు యాదవులు మహిళలు పాల్గొన్నారు

## కృష్ణాష్టమికి యాదవులకు విరాళం అందజేత

### –పి ఏ సి యస్ ఛైర్మెన్ సంపేట రాము



**దంతాలపల్లి, సెప్టెంబర్ 06 (మనం న్యూస్):** మండలం దాట్ల గ్రామంలో శ్రీకృష్ణ అష్టమి సందర్భంగా యాదవుల సంఘానికి పి ఎ సి ఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్ విరాళం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులు జరుపుకునే గొప్ప పండగ శ్రీకృష్ణఅష్టమి, ఆయన జన్మదిన వేడుకలు అని అన్నారు. ప్రజల్లో ఐక్యతను చాటి, కలిసి మెలిసి బ్రతకడం లో ఆనందం ఉంటుందని రేపల్లె గొల్లవాడలో పెరిగి ప్రజల ప్రేమను పంచుకొని,సమాజానికి మంచిని పెంపోందించి ఇచ్చిన గొప్ప వ్యక్తి కృష్ణుడు అని ఆయన గొప్పతనాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘము నాయకులు పలువురు పాల్గొన్నారు.

## రాజకీయాలకతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలందించాలి : సిపిఎం





**కురవి, సెప్టెంబర్ 06 (మనం న్యూస్):** దళిత బంధు, గృహలక్ష్మి, బిసి బంధు వంటి సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా జరగాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు కోరారు. బుధవారం సిపిఎం మండల కమిటీ సమావేశం ఎస్కే మల్సూర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ డోర్నకల్ శాసనసభ్యులు డి ఎస్ రెడ్యా నాయక్ ఇటీవల జరిగిన ఒక సభలో మాట్లాడుతూ తమ పార్టీ కార్యకర్తలకు, తమకు ఇష్టమైన వారికి మాత్రమే దళిత బంధు, గృహలక్ష్మి, బిసి బంధు వంటి సంక్షేమ పథకాలు ఇస్తామని ప్రకటించడం వారి అధికార దర్పానికి నిదర్శనంగా ఉందని ఆయన అన్నారు. తమకు ఇష్టమైన వారికి సంక్షేమ పథకాలు ఇస్తామని అంటున్న ఎమ్మెల్యే రాబోయే ఎన్నికల్లో మిగతా వారి ఓట్లు అడిగే అర్హత లేదని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ప్రజా ప్రతినిధుల ప్రాతినిధ్యాన్ని తగ్గించి సంబంధిత అధికారులే నిజమైన అర్హులను గుర్తించి వారికి అందేటట్టు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి మల్లిడికోటయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన నిత్యవసర వస్తువుల ధరల తగ్గించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ, గ్రామాన ప్రచార నిర్వహిస్తామని తెలిపారు. అలాగే సెప్టెంబర్ 10 నుంచి 17 వరకు తెలంగాణ విప్లవ సాయుధ పోరాటం వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నిరంతర పోరాటాలు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు నల్లపు సుధాకర్, కట్ల కృష్ణయ్య, జంగా ఉప్పలయ్య, తగరం తిరుపతి, మాలోట్ కిషన్ , పోతుగంటి మల్లయ్య, భానోత్ సీతారాం, మోహన్ రావు, కొర్ని రాములు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీల వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

### మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి రాయిశెట్టి ఉపేందర్ మాదిగ



**తొర్రూర్, సెప్టెంబర్ 6 (మనం న్యూస్):** తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని మాదిగ జేఏసీ ముఖ్య కార్యకర్తల సమావేశం జెడ్ పి ఎస్ ఎస్ హైస్కూల్ ఆవరణలో నిర్వహించారు ,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి రాయి శెట్టి ఉపేందర్ మాదిగ విచ్చేసి మాట్లాడుతూ ,వచ్చే పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టం చేసి పార్లమెంట్లో బిల్లు పెట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన డిమాండ్ చేశారు, తెలంగాణలో ఎస్సీల జనాభా 20% ఎంత జనాభా ఉంటే అంత వాటా అని జనాభా నిష్పత్తి ప్రకారం మాకు రావాల్సిన వాటా 20 శాతం అని అన్నారు. ఎస్సీల వర్గీకరణ కాకపోవడం వలన విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో తీరని నష్టం వాటిల్లుతున్నదన్నారు. వెంటనే కేంద్రం ఎస్సి వర్గీకరణ చేయాలన్నారు. కార్యక్రమంలో మాదిగ జేఏసీ మండలాధ్యక్షుడు మహంకాళి మల్లేష్ మాదిగ కాకతీయ యూనివర్సిటీ స్కాలర్ ధర్మారపు నాగయ్య మాదిగ మంగళపల్లి యాకయ్య మాదిగ గిద్దె మహేష్ మాదిగ గిద్దె ప్రసాద్ మాదిగరాకేష్ మాదిగ రాజు మాదిగ సుధాకర్ మాదిగ వెంకటేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు



## విద్యా భారతి పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**మహబూబాబాద్, సెప్టెంబర్ 07 (మనం న్యూస్):** కృష్ణాష్టమి సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలోని జమాండ్లపెల్లి విద్యా భారతి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు కృష్ణుని వేశదారణలో అలరించారు. చిన్నారి బాలికలు గోపిక వేశదారణ లో కనువిందు చేశారు. బాల బాలికలు ఉట్టి కొట్టి సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కృష్ణాష్టమి గురించి విద్యార్థులకు తెలియ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విజితా ప్రభాకర్ రావు మాట్లాడుతూ, కృష్ణా గోపికలు భారత సంస్కృతి, సంప్రదాయాలు ఉన్నతిని చాటిన చరిత్ర ఘనమైందన్నారు. కృష్ణాష్టమి రోజున ఇంటి ముందు కృష్ణుడి పాదాలు వేస్తారు. ఇలా కృష్ణుని ఎవరైతే పూజిస్తారో వారి ఇంట్లో సకల సంపదలు చేకూరుతాయని విశ్వాసం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరోత్తమ రెడ్డి, ప్రదీప్, శ్రీనివాస్, సరిత, యాసిన్, రషీద్, నాగరాజు, మణికంఠ, వెంకటేష్, ఉమ, సుస్మిత, ప్రియాంక, కళ్యాణి, మౌనిక, లక్ష్మి, చందన, హెప్సిబా, రమాదేవి, స్వాతి, శ్రావణి, ఖాసీరాం, రాము, మోహన్, యాకయ్య, వీరన్న, విద్యార్థులు పాల్గొన్నారు.



## సీఎం కేసీఆర్, మంత్రి సత్యవతి చిత్రపటాలకు పాలాభిషేకం

**మరిపెడ, సెప్టెంబరు 6(మనం న్యూస్):** ఐటీడీఏ బీటి రోడ్ల నిర్మాణానికి డోర్నకల్ నియోజకవర్గానికి రూ.92కోట్ల 22 లక్షల బీటీ రోడ్లు,(వీటిలో మరిపెడ మండలానికి కేటాయించిన 23కోట్ల 32 లక్షలు) మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు కేటీఆర్, ఆర్థిక మంత్రి హరీష్ రావు, రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ లకు బిఆరెస్ జిల్లా నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు సీఎం కేసీఆర్, మంత్రి సత్యవతి రాథోడ్ చివైర పాటలకు క్షీరభిషేకం చేశారు. కార్యక్రమంలో మరిపెడ మండల నాయకులు, మాజీ సర్పంచ్ రాంలాల్, మాజీ ఎంపీటీసీ అంబరిష, మెంచు అశోక్, తొట్టి శ్రీను, వేణుగోపాల్ రెడ్డి, భరత్ నాయక్, యాకుబ్, సూర, రాజు